వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 10, జనవరి 2026 16 పేజీలు

# మహాయజ్ఞంలా మేడారం..

# అభివృద్ధి పనులు

- మంత్రి సీతక్క
- మేడారం అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ
- వన దేవతల ఘనకీర్తిని ప్రపంచానికి చాటాలని సూచన
- ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం
- ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు,గొట్టు గోత్రాలు ప్రతిబింబించేలా పునరుద్ధరణ





2 లో..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త**

దక్షిణ కుంభమేళా మేడారం మహా జాతరకు ఇంకా 19 రోజులే మిగిలి ఉంది.ప్రకృతే ఆరాధనగా జరిగేవన దేవతల దర్శనానికి పోటెత్తితే జన జాతరన ఘనకీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని, ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు,గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ తుదిదశలో ఉంది.ప్రపంచానికి మూల పురుషులు గా ఆదివాసులు ఉన్నారనే చరిత్రకు ప్రతిబింబంలా మేడారం ముస్తాబయింది. 251 కోట్ల రూపాయలతో నాటి ఆదివాసీల చరిత్రకు సజీవరూపం కల్పించిన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన ఈ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

మేడారం హరిత హోటల్ లో శుక్రవారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.మేడారం జాతరలో






2 లో..

# మీ సేవ స్లాట్ బుకింగ్ కేంద్రాల..

# మోసం..!

- భూ భారతి పేరిట దోపిడి..!!
- చలాన్లు ఎడిట్‌చేసి రూ.73లక్షల స్కామ్..!!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో భూ భారతి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని మీసేవ, స్లాట్‌బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు చేసిన భారీ ఆర్థిక కుంభకోణం సంచలనం రేపుతోంది. భూమి రిజిస్ట్రేషన్లు, ఇతర డాక్యుమెంట్లకు సంబంధించిన ఫీజులు రైతుల నుంచి పూర్తిగా వసూలు చేసి, ప్రభుత్వానికి మాత్రం తక్కువ మొత్తం జమచేసినట్లు దర్యాప్తులో బయటపడింది. తప్పుడు చలాన్లు, ఫేక్ రసీదుల ద్వారా



16 లో..

# మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యం

- మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థికప్రగతి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# మహా యజ్ఞంలా మేడారం అభివృద్ధి పనులు

**(మొదటి పేజీ తరువాయి..)**

శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు.గద్దెల పునరుద్ధరణ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు.ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.గద్దెల పునరుద్ధరణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధరణ ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఆలయ పునరుద్దన విషయంలో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని,అందరి సమ్మతి,సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.జాతరలో మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి బొంగు చికెన్, ఇప్ప పువ్వు లడ్డు ప్రత్యేక దుకాణాలు పెట్టించడం జరిగిందని తెలిపారు.ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఐఏఎస్.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని,జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.జాతరలో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని,జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు.భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్,ఐపిఎస్.ఈ ఏడు మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల పైగా భక్తులు తరలిరానున్నారని జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి మేడారం ,పసర మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించుకుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు.జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘా తో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం 20కి పైగా డ్రోన్‌లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఆర్డీవో వెంకటేష్, వరంగల్,ములుగు జిల్లాల మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి మీసేవ-స్లాట్‌బుకింగ్ కేంద్రాల మోసం..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఓ జర్నలిస్టుకు సంబంధించిన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలో చలాన్లలో తేడాలు కనిపించడంతో అనుమానం మొదలైంది. అధికారులు లోతుగా విచారించగా, మొత్తం 10 డాక్యుమెంట్లలో ఇదే తరహా మోసాలు జరిగినట్లు వారు గుర్తించి ఈ డాక్యుమెంట్ల ద్వారా ప్రభుత్వానికి రూ.13,307మాత్రం చెల్లించి మిగతా రూ.73లక్షలు పైచిలుకు దారిమళ్లించినట్లు లెక్కలు చెబుతున్నాయి. చలాన్లు ఎడిట్‌చేసి ప్రభుత్వానికి గండికొట్టిన వారిలో మీసేవా నిర్వాహకుడు సహా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

**– ప్రత్యేక యాప్‌లతో చలాన్ ఎడిటింగ్..:**

జనగామ హైదరాబాద్ రోడ్డులోని స్లాట్ బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక యాప్‌లను ఉపయోగించి చలాన్లను ఎడిట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, స్టాంప్ డ్యూటీలను రైతుల నుంచి పూర్తిగా తీసుకుని, ఆన్‌లైన్‌లో తక్కువ మొత్తాన్ని చూపిస్తూ మిగిలిన డబ్బును తమ వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నట్లు తేలింది. ప్రాథమిక దర్యాప్తులో ఒక్క జనగామ జిల్లాలోనే సుమారు రూ.73లక్షల మేర ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు 22 చలాన్ ఎడిట్ కేసులు నమోదు కాగా, ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తునట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు చెందిన ఓ ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడితోపాటు హైదరాబాదుకు చెందిన మరోవ్యక్తి ఈ కుంభకోణానికి సూత్రధారులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదే తరహా మోసాలు రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాల్లోనూ జరిగి ఉండవచ్చన్న అనుమానంతో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. భూ భారతి పోర్టల్, స్లాట్ బుకింగ్ వ్యవస్థల్లోని సాంకేతిక లోపాలపై కూడా అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది.

**– పొంతనలేని చలాన్.. బయటపడిన కుంభకోణం..:**

భూ భారతిలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ చలాన్ల చెల్లింపులో భారీకుంభకోణం జరిగినట్టు తెలుస్తున్నది. భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే మీసేవ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటే అక్కడే చలాన్ ఇస్తారు. ఓ గ్రామంలో వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కోసం యాదాద్రిలో స్లాట్ బుక్ చేసుకొన్న కొనుగోలుదారుడు గురువారం జనగామ తహసీల్దార్ కార్యాలయానికి చలాన్ తీసుకొచ్చాడు.భూమి విలువ, చెల్లించిన చలాన్కు పొంతన లేకపోవడం, చలాన్ ఎడిటింగ్ (మార్ఫింగ్) చేసినట్టు తహసీల్దార్‌కు అనుమానం రావడంతో కలెక్టర్, డీసీపీ, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. కలెక్టర్ సూచనలతో జనగామ పోలీసులకు ఫిర్యాదు చేయడం, కలెక్టర్‌తోపాటు జిల్లా యంత్రాగం జనగామ తహసీల్ కార్యాలయానికి చేరుకొని రికార్డులు పరిశీలించి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తుంది.

**– కీలక సూత్రధారి హైదరాబాద్ వాసీ..?**

జనగామలో భూభారతి చలాన్ల స్కామ్ వెలుగులోకి రావడంతో ఉలిక్కిపడ్డ రెవెన్యూ అధికారులు దిద్దుబాటు చర్యలను ప్రారంభించారు. సూత్రధారిగా అనుమానిస్తున్న యాదాద్రి భువనగిరి మీ సేవ కేంద్రం నిర్వాహకుడిని గురువారం వరంగల్ సైబర్ క్రైం పోలీసులు అదుపులోకి తీసుకొని సీపీఎదుట హాజరుపరిచి విచారిస్తున్నట్టు సమాచారం. కాగా, హైదరాబాద్‌లోని మీ సేవ కేంద్రం, నెట్ బ్యాంకింగ్ నిర్వాహకుడు చలాన్ల స్కామ్‌లో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్టు తెలుస్తుంది.

# కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ సంబురం

**రూ.22.20కోట్ల సంక్షేమ పథకాల చెక్కులు అందించిన కూనంనేని**

**అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం**

**పేదల ఆర్థికభారాన్ని మోయడం అభినందనీయం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం ,ప్రభాతవార్త, జనవరి,9

కొత్తగూడెం నియోజకవరంలో సంక్షేమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షేమ పథకాలకు సమప్రాధాన్యతనిస్తుంన్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షేమపథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఆలం సత్యనారాయణ

**పలిమెల, జనవరి 2, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఆలం సత్యనారాయణ నియమించినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు శుక్రవారం తెలిపారు. ఇది వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా పని చేసిన జవ్వాజి తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని పోస్ట్ ఖాళీగా ఏర్పడింది. ఆలం సత్యనారాయణ నియామకంతో పలిమెల మండలంలో మండల అధ్యక్షునికి తెరపడింది. ఈసందర్భంగా సత్యనారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న పరిషత్ ఎన్నికల్లో పలిమెల మండలంలో సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాట ప్రతిమకు ఆదర్శం పలిమెల వాసులు..

**-ప్రతిపక్షంలో ధైర్యంగా ఉండటం గొప్ప విషయమే**

**-పార్టీకి అండగా ఉంటామనే మాట ఎంతో విలువైంది**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**పలిమెల, జనవరి 2, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా అధికార పార్టీకి ఎదురుగా నిలబడి బరిలో నిలిచిన పలిమెల బీఆర్ఎస్ పార్టీశ్రేణుల పో రాట ప్రతిమ ఆ దర్శమని మం థని మాజీ ఎ మ్మెల్యే పుట్ట మ ధూకర్ అ న్నారు. శుక్రవారం పలి మెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడిగా ఆలం సత్యనారాయణను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిపక్షంలో ఉంటూ ధైర్యంగా ఎన్నికల్లో ముందుకు సాగడం ఎంతో గొప్ప విషయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పార్టీని వీడినా అధైర్యపడకుండా తమకే మేమున్నాం అన్నా అంటూ ధైర్యం చెప్పిన తీరును ఏనాడు మరిచిపోనని అన్నారు. ఈనాడు డబ్బులు గెలుపునిస్తాయి కావచ్చు కానీ ఎప్పటికి డబ్బులు పని చేయవనే విషయాన్ని గమనించాలన్నారు. డబ్బులు ఉన్నా లేకున్నా ధైర్యంగా బరిలో నిలిచి విజయం సాధించిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని, వాళ్లను మనం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ కాలమేనని, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మన అభ్యర్థులే గెలుస్తారని, ఆ దిశగానే మనం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు ఆలం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రత్యేక వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు

**ఇల్లందు అర్బన్,జనవరి 9, ప్రభాతవార్త:**

12 స్పెషలిస్ట్ పోస్టుల కోసం హాజరైన 61 మంది అభ్యర్థులుడైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూల నిర్వహరెండు రోజుల్లో మొత్తం 32 పోస్టుల ఎంపిక కోసం హాజరైన 135 మంది అభ్యర్థులుసింగరేణి భవన్, జనవరి 09, 2026. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థలోని వివిధ ఏరియా ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి శుక్రవారం రెండో రోజు కూడా ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగింది. డైరెక్టర్ పర్సనల్ శ్రీ గౌతమ్ పొట్రు సారథ్యంలో ప్రభుత్వ వైద్య నిపుణులు ఇంటర్వ్యూ ప్యానల్ గా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. రెండవ రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథాలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టులతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల్లో కలిపి 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపిక కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నియామక ప్రక్రియ అనంతరం త్వరలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా హాస్పిటల్ లలో వైద్య నిపుణులను కేటాయించడం జరుగుతుందని వైద్యశాఖ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున జనరల్ మేనేజర్ పర్సనల్ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ !! రిక్రూట్ మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల పాల్గొన్నారు.

## పాఖాల తైబందికి సాగునీరు విడుదల

**ఖానాపురం, జనవరి 9, ప్రభాతవార్త**



ధాన్యగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు రబీ తైబందికి శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడినడ సాగునీటిని విడుదల చేశారు. మొదటగా కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తూములను లేపి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరు నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి వృదాను అరికట్టాలని అన్నారు. కాల్వల పైన అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని నీటి వృదాను అరికట్టి చివరి ఆయకట్టు వరకు నీరందించాలని అధికారులను ఆదేశించారు. మే నెలలో 130 కోట్ల రూపాయలతో కాల్వల లైనింగ్ పనులు ప్రారంభిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల మేలు కోసం ప్రభుత్వం ఏం చేయడానికైనా సిద్దమే అని అన్నారు. ఈకార్యక్రమంలో ఐబి ఈఈ సుదర్శన్, డీఈ రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఎంఆర్వో రమేష్, ఎల్లగౌడ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్‌రెడ్డి, వేములపల్లి వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరిలో పండుగ వేడుకలు



**నెక్కొండ, జనవరి 9, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రం లోని మాంటిసోరి హై స్కూల్‌లో హెడ్‌మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు బోగి మంటలు వెలిగించడం, రంగురంగుల ముగ్గులు వేయడం, పతంగులు ఎగురవేయడం ద్వారా పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మార్చారు. హరిదాస్ వేషధారణతో నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పతంగులు



ఎగురవేస్తూ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ వంటి సంప్రదాయ వేడుకల ద్వారా భారతీయ సంస్కృతి, ఆచారాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ మూలాలు, సంప్రదాయాలను తెలుసుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించింది. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ ఆనంద రావు, తాటిపర్తి అంజన్ రెడ్డి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పదోన్నతుల ప్రక్రియ పారదర్శకం..

**భూపాలపల్లి రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

జిల్లాలో అంగన్వాడీ ఆయా నుండి టీచర్ పదోన్నతుల ప్రక్రియలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలు కేవలం నిరాధారమైనవని, వాస్తవ విరుద్ధమైనవని ఆమె స్పష్టం చేశారు. పదోన్నతులు అంగన్వాడీ ఆయా పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జీవోలు మరియు జిల్లా సెలెక్షన్ కమిటీ నిబంధనలకు లోబడే నిర్వహించబడిందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ద్వారా అభ్యర్థుల అర్హత, సర్టిఫికేట్లు మరియు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఎంపిక ప్రక్రియ పూర్తి చేయబడిందని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదని తెలిపారు... డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని అన్నారు. అభ్యర్థుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సీరియస్ గా పరిగణించి, ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి తెలిపారు..

## పాఠశాల విద్యార్థులకు వితరణ



**భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త**

ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రములోని స్థానిక రాంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు షూస్ మరియు ప్లేట్స్ దాతల సహాయముతో పంపిణి చేయడం జరిగినది. ప్లేట్స్ కేటీకే 1 ఇంక్లైన్ శ్రీలత బిక్షపతి దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యాన మహేందర్ మాట్లాడుతూ స్కూల్ ప్రధానోపాధ్యాయులవారు గోవర్ధన్ కలిసి మాట్లాడినపుడు పిల్లలకు షూస్ అవసరం ఉందని చెప్పడంతో పిల్లలకు దాతల సహాయముతో షూస్ మరియు ప్లేట్స్ పంపిణి చేయడం జరిగినది, అలాగే దాతలందరికి పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్‌ఎం గోవర్ధన్, ఉపాధ్యాయిని అపర్ణ, దాతలు శ్రీలత బిక్షపతి, మల్లేష్, మరియు సొసైటి సభ్యులు బయ్యాన మహేందర్, క్రాంతికుమార్, షాకీర్, కిరణ్ మరియు సొసైటి సభ్యులు పాల్గొనడం జరిగినది.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త**

సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని జాతీయ పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తదితర డిమాండ్లతో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కి మద్దతుగా జెడ్ పి హెచ్ ఎస్ జంగేడు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా స్టిరింగ్ కమిటీ నాయకులు చిలువేరు అశోక్, బానోతు సేవానాయక్ గారు పాల్గొన్నారు.

## కారును ఢీ కొట్టిన టోయింగ్ వాహనం వ్యక్తి మృతి

**ప్రభాత వార్త ఏ టూర్ నాగారం జనవరి 9:**





జాతీయ రహదారి 163 పై ఘోర రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి చెంద గా, పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది . స్థానిక ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .వాజేడు గ్రామానికి చెందిన కాకర్లపూడి వీరభద్ర రాజు వయసు 49 సంవత్సరాలు అతను తన కారులో తన ఇద్దరు కూతుర్లు మేఘన 21 సం లు, మాధురి 18సం లు మరియు అతని తమ్ముడు సీతారామరాజు, బాబాయ్ బుచ్చి గోపాల రాజులతో కలిసి ఉదయం 10 గంటల సమయంలో ఏటూరు నాగారం వైపు వస్తుండగా , జాతీయ రహదారి 163 రొయ్యూరు సమీపం లోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ఎదురుగా తిశి12లి 2715 గల రికవరీ వాహనము (టోయింగ్ వెహికిల్ )ని నడుపుతున్న వ్యక్తి జాకీర్ హుస్సేన్ అజాగ్రత్తగా అతివేగంగా నడిపి కారును ఎదురుగా ఢీకొట్టగా కారు ముందు భాగం నుజ్జు నుజ్జై ,రోడ్డు క్రిందకు దూసుకొని వెళ్ళగా వీరభద్ర రాజు తలకు చేతులకు కాళ్లకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడని తెలిపారు .మిగతా వారికి తీవ్ర గాయాలు కాగా వారిని 108 లో ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు పంపించినట్లుమృతిని తమ్ముడు కాకర్లపూడి వెంకట సత్య నరసింహారాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు . రాజు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





## నేరాలు-దారుణాలు



## నల్ల బెల్లం పట్టివేత...



**తొర్రూరు జనవరి 09 ప్రభాతవార్త.**

గుడుంబా తయారీకి వినియోగించే నిషేధిత నల్లబెల్లం అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన పెద్ద వంగర మండలంలోని అవుతాపురం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు పెద్ద వంగర మండలంలోని అవుతాపురం గ్రామ శివారులో ఎక్సైజ్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా. ట్రాలీ వాహనం అనుమానస్పదంగా కనిపించగా ఆపి తనిఖీ చేయగా 48 సంచుల్లో 2 టన్నుల (2 వేల కిలోలు) నల్ల బెల్లం , 5 సంచుల్లో 250 కిలోల పటిక, 10 లీటర్ల నాటు సారా ను పట్టుకున్నట్లు తెలిపారు. రవాణాకు వినియోగించిన ట్రాలీ, రెండు ఫోన్లను సీజ్ చేసి, నిందితులు గుగులోతు రాజేష్, నునావత్ రాజేష్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై ఎన్. శంకర్, సిబ్బంది శ్రీనివాస్, ఈశ్వర్, శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు




**బచ్చన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు రంగవల్లి, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. భోగిమంటలు వేసి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు, ప్రథమ ద్వితీయ బహుమతులు పాఠశాల హెచ్.ఎం.వై. బాలరెడ్డిచే బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వీఎస్ఆర్ నగర్ పాఠశాలలో సంబరాలు



**బచ్చన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త :**

విఎస్ఆర్ నగర్ పాఠశాలలో సంక్రాతి పండుగ సందర్భంగా ముందస్తుగా సంక్రాతి రంగవల్లి ముగ్గులు, పతంగుల సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, ఉపసర్పంచ్ సంతోష కనకయ్య పిల్లలతో పాటు ముగ్గులు వేసి అలాగే పిల్లలతో కలిసి పతంగులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హజీర, పాఠశాల హెచ్‌ఎం కృష్ణ దాస్యం, ఉపాధ్యాయులు రాజేందర్‌కుమార్, విద్యార్థుల పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## నాటుసారాయి తయారీదారులపై ఎక్సైజ్ పంజా

-౯౦౦ లీటర్ల పానకం నేలపాలు...

-పట్టుబడ్డ ఇద్దరు

అరెస్ట్..నాటుసారాయి సామాగ్రి సీజ్

-మహాముత్తారంలో

ఎక్సైజ్ శాఖ 'ప్రత్యేక డ్రైవ్'

**మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలో గుడుంబా రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యలలో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఎక్సైజ్ అధికారులు భారీ దాడులు నిర్వహించారు. వరంగల్ డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.అంజన్ రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి వి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య తెలిపారు. కాటారం, భూపాలపల్లి ఎక్సైజ్ స్టేషన్‌ల అధికారులు సంయుక్తంగా మహాముత్తారం మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాల్లోని నాటుసారాయి తయారీ కేంద్రాలపై దాడు చేశారు. ఈ దాడుల్లో ప్రధానంగా 15లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నారు. సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన 900 లీటర్ల చక్కెర పానకాన్ని అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. తయారీకి వినియోగించే 20కేజీల చక్కెర,



2కేజీల డ్రై ఈస్ట్ పౌడర్‌ను సీజ్ చేశారు. అక్రమ కార్యక్రలాపాలకు పాల్పడుతున్న వారిపై మొత్తం 3 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దాడుల అనంతరం గ్రామాల్లో



ప్రజలకు నాటు సారాయి వల్ల కలిగే అనార్థలపై అవగాహన కల్పించారు. ప్రాణాంతకమైన రసాయణాలతో తయారు చేసే గుడుంబాను సేవించడం వల్ల కాలేయం దెబ్బతింటుందని, కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. ఎవరైనా నాటుసారాయిని తయారు చేసినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పీడి యాక్ట్ వంటి సెక్షన్‌లు ప్రయోగిస్తామని అధికారలు స్పష్టం చేశారు. కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమంగా నాటు సారాయి విక్రయాలు జరిగితే వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని ఈసందర్భంగా వారు ప్రజలను కోరారు. దాడుల్లో కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య, భూపాలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ షేక్ రబ్బానీ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు వెంకట రాజు, కోటేశ్వర్, విమల, మహేష్, షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో 'వార్త' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

-పాల్గొన్న సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్ కుమార్

**మహదేవపూర్, జనవరి 9, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం 'వార్త' దినపత్రిక క్యాలెండర్‌ను సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, పాలకవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై అనునిత్యం 'వార్త' కథనాలు రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ముందుకు సాగుతున్న 'వార్త' దినపత్రిక సేవలు ఎనలేనివని అన్నారు. సంచలనాత్మక కథనాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న 'వార్త' దినపత్రిక యాజమాన్యానికి, పాఠకులకు, సిబ్బందికి, పాత్రికేయులకు నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో తొలి గ్రామసభ సక్సెస్

-సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న సర్పంచ్ మోహన్ రెడ్డి

-వెల్లువెత్తిన గ్రామ సమస్యలు..పరిష్కారానికి హామీ...

-చెరువుల కబ్జాలపై ఉక్కుపాదం మోపుతాం..

-ఆటో స్టాండుకు స్థలం కేటాయించాలని డ్రైవర్ల వినతి..

**మహదేవపూర్, జనవరి 9, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన తొలి గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఇట్టి గ్రామసభలో చర్చించి తీర్మానం చేసిన అంశములు..

**-ఉపాధి హామీ పథకం..:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయకూడదని సభలో అందరూ చెప్పడం జరిగినది. కొత్త జాబ్ కార్డులు దరఖాస్తు చేసుకునేవారు మార్చి తర్వాత అవకాశాలు ఉన్నాయని తెలియజేయడం జరిగినది.

**-ఇరిగేషన్ శాఖ..:** ఏఈ శిరీష్ గ్రామ సభకు హాజరు అయ్యారు. కాళేశ్వరం గ్రామంలో ఉన్నటువంటి చెరువుల మత్తడి మరమ్మతులు చేయాలని తెలియజేయజేశారు. గ్రామ ప్రజలు 9వ వార్డుకు సంబంధించిన ప్రజలు మాట్లాడుతూ..సాకికుంట సమీపంలో చెరువులు కబ్జా చేసి ఇల్లు కట్టడం



జరుగుతుందని, దానివల్ల మాకు వర్షాకాలం మా కాలనీలోని గుడిసెలు ఇండ్లు మునుగుచున్నాయాన్నరు. కావున కబ్జాలు జరగకుండా చూసి మా కాలనీకి వర్షం నీరు రాకుండా చేయాలని తెలిపారు. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ ఇట్టి సమస్యని అతి త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కుంటలను కబ్జాకు గురికాకుండా వాటికి హద్దులు నిర్మించుటకు కలెక్టర్‌కి లెటర్ రూపకంగా ఇస్తానని తెలపడం జరిగింది.

**-అటవీ శాఖ..:**అటవీ శాఖ వారు ఎవరు హాజరు కాలేదు. గ్రామంలోని ప్రజలు అటవీ భూమి గ్రామంలో చాలా మంది కబ్జా చేస్తున్నారని తెలపడం జరిగింది. వాటిని పట్టించుకోని అధికారులు స్పందించి అటవీ భూమి హనుమాన్ టెంపుల్ సమీపంలో కబ్జా కాకుండా చూడగలరని తెలిపి దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

**-వ్యవసాయ శాఖ..:**ఏఈఓ పుష్పలత మాట్లాడుతూ..ప్రస్తుతం రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలపడం జరిగింది. కేంద్రం నుంచి గాని రాష్ట్రం నుంచి గాని ఏదైనా పథకం అందాలంటే ఖచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉండాలని తెలపడం జరిగినది. కాళేశ్వరంలో 290, పూసుకుపల్లిలో 90, మసీదు పల్లిలో 85 ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉన్నాయని తెలపడం జరిగినది. పత్తి రైతులు మొబైల్ యాప్ ద్వారానే బుక్ చేసుకొని మార్కెట్‌కు వెళ్లాలని తెలపడం జరిగినది. ప్రతి మంగళవారం రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మీటింగ్ ఉంటుంది. కావున రైతులు గమనించి ఏదైనా సమస్యలు ఉంటే అక్కడికి రాగలరని తెలపడం జరిగినది.

**-విద్యుత్ శాఖ..:** లైన్ ఇన్స్పెక్టర్ సదానందం మాట్లాడుతూ..గృహ జ్యోతి పథకంలో భాగంగా ఎవరైనా అప్లికేషన్ ఇచ్చేవారు ఉంటే మళ్ళీ కొత్త అప్లికేషన్ ఎంపీడీవో ఆఫీస్‌కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలపడం జరిగినది.

**-విద్యా వైద్యం..:** ఏఎన్ఎం రాజమణి మాట్లాడుతూ..గ్రామంలో సబ్ సెంటర్ నిర్మించడానికి ల్యాండ్ అవసరం ఉన్నందున ఎక్కడైనా ల్యాండ్ చూపించగలరని తెలపడం జరిగినది.



**-ఇతర అంశములు.. :**ఆటో యూనియన్ వారు కాళేశ్వరం ఆటో యూనియన్ తరపున ఆటో స్టాండ్ స్థలం చూపించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగినది. గోదావరి వద్ద వాహనాలను పార్కింగ్ స్థలంలో ఉండేలా చూడగలరని, దానివల్ల ఆటో వాళ్లకి ఇబ్బందులు అవుతుందని దరఖాస్తు ద్వారా ఇవ్వడం జరిగినది. మెయిన్ రోడ్‌పై మురికి నీరు రాకుండా చూడాలని, వచ్చే భక్తులకు ఇబ్బంది కాకుండా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని దరఖాస్తు ద్వారా ప్రజలు కోరడం జరిగినది. వివో ఆఫీస్ బిల్డింగ్ కొరకు భూమి అవసరం ఉన్నది కావున ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లి భూమి ఇచ్చుటకు మహిళా సంఘం కోరడం జరిగినది. గ్రామంలోని కిందిమన్నగూడ నుంచి మదిన పోచమ్మను కలుపుకుంటూ బ్రిడ్జి రోడ్డు వరకు పాత నక్ష రోడ్డు కలదు. ప్రస్తుతం దాన్ని వాడుకోడానికి తెచ్చి పాత నక్ష రోడ్డు సర్వే చేసి కబ్జాకు గురి కాకుండా చేయగలరని దరఖాస్తు ద్వారా కొందరు గ్రామస్తులు తెలపడం జరిగినది. ఎయిర్టెల్ టవర్ వద్ద నుంచి రైతులు వాళ్ళ పొలాల్లోకి వెళ్ళుటకు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ప్రభుత్వ నిధుల ద్వారా సిసి రోడ్డు వేయడం జరిగినది. ఇట్టి రోడ్డును ఒక వ్యక్తి ఆక్రమించి, రోడ్డుకు అడ్డంగా గేటు పెట్టడం జరిగినది. అట్టి గేటును తీయించి రోడ్డును వాడుకలోకి తేవాలని రైతులు దరఖాస్తు ద్వారా తెలపడం జరిగినది. గ్రామంలో చాలావరకు రేషన్ కార్డులు ఉన్నందున ఒక్క రేషన్ షాపు సరిపోవడం లేదు. ఉన్న రేషన్ డీలర్ అందుబాటులో లేక చాలా ఇబ్బందులు కూడా అవుతున్నాయి. కావున అదనపు రేషన్ షాపు నిర్వహించుటకు దరఖాస్తు చేయడం జరిగినది. గ్రామంలోని సాకి కుంట చెరువు 15 ఎకరాల విస్తీర్ణంలో గల పల్లె ప్రకృతి వనంని తొలగించి అట్టి స్థలంలో క్రీడాస్థలం, యువతకు ఆటలాడుకొనుటకు ఓపెన్ ఏర్పాటు చేయుటకు గ్రామ యువత దరఖాస్తు ద్వారా తెలపడం జరిగింది. గ్రామంలోని హమాలి సంఘం తరపున ఉన్న గుడిసె వద్ద ఒక రేకుల షెడ్డు కానీ బిల్డింగు కానీ ప్రభుత్వం తరపున మా సంఘానికి ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేయడం జరిగినది. ఇట్టి గ్రామసభలో ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

కార్మిక వర్గానికి గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శుక్రవారం జిల్లా కార్యవర్గ సమావేశం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులుగా తీసుకోవచ్చి పార్లమెంట్లో బిల్లు పెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దేశవ్యాప్తంగా ఉన్న భారత కార్మిక వర్గం సంఘటితమై ఆందోళన పోరాటాలు చేస్తున్నాయని, అందులో భాగమే తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సదస్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నామని ఈనెల 11న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాలకు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత, సంధ్య మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల రాజు హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాముల యారా చంద్రమోళి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి డిజీ ప్రైమరీ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో ని గీతాంజలి డిజీ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండుగ నేటి తరం విద్యార్థులకు తెలియ జేసే విధంగా విద్యార్థులతో పండుగ నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయానికి రైతుల కు పంటలు చేతికి కంది సంతోషంగా గడిపే సమయానికి ఈ పండుగ వస్తుంది. పిండివంటలు, పాయస అన్న, గంగిరెద్దుల సందడి వాతావరణం ఉట్టి పడేలా పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ పేద, ధనిక తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకునే ఈ పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. నేటి తరం పిల్లలకు సంక్రాంతి పండుగ ఆవశ్యకత ను, చరిత్ర ను గుర్తు చేసేలా ఈ పండుగ వేడుకలు జరుపుకోవడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిధున్, ఇంచార్జ్ సౌజన్య, ఉపాధ్యాయినీ లు ఆస్య, కుండె అనిత, మంగ కోమల, నూకల నాగలక్ష్మి, జాగృతి, దేవిక, రాధిక, కావ్య, శ్రీలక్ష్మీ , యాంకి, ప్రతిభ పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్రం అజయ్




**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నర్సంపేట పట్టణానికి చెందిన గుర్రం అజయ్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ ప్రకటించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ననూతన కార్యవర్గాన్ని ప్రకటించగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు నిర్మిస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన దాని ప్రకారం ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వాలన్నారు. విద్యా ప్రైవేటీకరణ రోజురోజుకు పెరిగిపోతుందని పేదవాళ్లకు విద్యా, ఉపాధి, వైద్య అవకాశాలు మరింత దూరం అవుతున్నాయి అన్నారు. దీంతో సమాజంలో సామాజిక, సంస్కృతిక, ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అదేవిధంగా విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన చెన్నారావుపేట విద్యార్థులు

**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలకు చెన్నారావుపేట కేజీబీవీ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. వరంగల్ జిల్లా లోని లాల్ బహదూర్ కాలేజీలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి ఇంగ్లీష్ ఒలంపియాడ్ కాంపిటీషన్లో కేజీబీవీ చెన్నారావుపేట విద్యార్థులు డిస్టిక్ లెవెల్‌లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుదీనిలో ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పదవ తరగతి విద్యార్థి శ్రీరామ్ శెట్టి రశ్మిత మొదటి స్థానం, 8వ తరగతి విద్యార్థిని అక్షిత రెండవ స్థానం జిల్లా స్థాయిలో నిలిచారు. ఎడుటాక్ అనే అంశంలో అనే అంశంలో గూడెల్లి వైష్ణవి జిల్లా స్థాయిలో మొదటి స్థానం ఏడవ తరగతి తేజశ్రీ మూడవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను, గైడ్ టీచర్ రజినినీ అభినందించారు.

# సర్పంచ్‌లకు సన్మానం



**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన లంబాడి గిరిజన సర్పంచ్లకు, ఉపసర్పంచ్‌లకు నర్సంపేటలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ హైమావతిలు హాజరై సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్ లను లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. జాతి బిడ్డలుగా వారిని ఎల్ హెచ్ పి ఎస్ గుర్తించి సన్మానం చేయడం జరిగింది సేవాలాల్ వారసులుగా జాతి ఐక్యతను చాటుదాం సంఘటితంగా కలిసి ముందుకు వెళదాం 500 జనాభా గలిగిన తండాలను పంచాయతీలుగా చేసిన సందర్భంలో పంచాయతీలే కాకుండా వాటిని రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలన్నారు. తీజ్ ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర పండుగగా ఏర్పాటు చేయాలన్నారు. సేవలాల్ జయంతి ఫిబ్రవరి 15న దేశంలో జాతీయ పండుగగా గుర్తించాలని సర్పంచుల సన్మాన కార్యక్రమంలో తీర్మానించారు. దీనిపై సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యనాయక్, సుభాష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ లో ముందస్తు సంక్రాంతి



**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని అన్నారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ట్రెజర్ డాక్టర్ వనజ, కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామ్‌రాజు తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, రాజ్ కుమార్, ప్రవీణ్, మధు, యాకేష్, సురేష్‌లతో పాటు విద్యార్థినిలు పావని, భవ్య శ్రీ, చందన, సుమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పాలాభిషేకం

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్టీఆర్ కాలనీకి సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య శాశ్వత పరిష్కారానికి నడుం బిగించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణానికి రూ..1కోటి రూపాయలు కేటాయించిన సందర్భంగా శుక్రవారందొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్జా మసూద్ అలీ బేగ్, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, చిలువేరు కొమ్మలు, గుడికందుల సంతోష్, బొమ్మెర ప్రభాకర్, మామిళ్ల వెంకటేష్, డేగ సతీష్, గట్ల శ్రీధర్, గట్ల భాగ్య, రామగిరి రాజు, మేకపాటి వంశీ, మోయిస్, ముత్యం సాయి, కొల్లూరి భాస్కర్, కందికొండ అమరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వాఖ్యలు తగవు




**ఖానాపురం, జనవరి 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ చేసిన వాఖ్యలు తగవని కాంగ్రెస్ యువజన తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరి మోడెం ఎల్లగౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎల్లగౌడ్ మాట్లాడుతూ జనగామ సభలో కేటీఆర్ రాహుల్ గాంధీని మాట్లాడిన తీరును సరికాదని మరోసారి అలా మాట్లాడినట్లయితే ప్రజల సమక్షంలో మరోసారి బుద్ది చెబుతామని హెచ్చరించారు. రాహుల్ గాంధీకి కేటిఆర్ బేషరతుగా క్షమాపన చెప్పాలన్నారు.

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాకూర్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లాలో ని పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో శుక్రవారం హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాకూర్, ఆ రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ రాజేష్ శర్మ, రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆశిష్ కోహ్లీ,డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ అమర్జీత్ శర్మ, ఇతర ఉన్నతాధికార బృందం సందర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో అమలు జరుగుచున్న వివిధ పథకాల అమలు తీరుని అడిగి తెలుసుకున్నారు.పిఎం శ్రీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నుండి పాఠశాలకు అందుతున్న వివిధ ప్రోత్సాహకాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర విద్యాశాఖ అద్వర్యంలో అమలు జరుగుచున్న కార్యక్రమాల తీరుతెన్నులు స్వయంగా చూసి తెలుసుకొని చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. వొకేషనల్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రితో సంభాషించిన పాఠశాల విద్యార్థులందరికి హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ తరుపున మిఠాయిలు పంచిపెట్టడం కోసం 10000 రూపాయలను ప్రిన్సిపాల్ దేవకీ కి అందచేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర



ప్రభుత్వం తరుపున విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, శ్యామ్ సుందర్ రెడ్డి,జి.సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు

### డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

### విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో ములుగు జిల్లా డీటీఓ కార్యాలయంలో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఈఐబీ, ఆటో, టాటా మ్యాజిక్, లారీ డ్రైవర్లకు నిపుణ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి చుక్కలు, మందులు అందజేశారు. వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంతో కీలకమైనదని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆర్టిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉండటంతో, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు.అదే విధంగా, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వెంకటాపూర్ మండలంలోని జోహార్ పాఠశాలలో పాదచారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, పాదచారుల భద్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనేది డ్రైవర్లకే కాకుండా పాదచారులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే రోడ్డు నియమాలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ శాఖ బాలబాలికల క్రీడలు

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

### క్రీడలు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు దోహదపడతాయి

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### పిఓ చిత్ర మిశ్రా ఐఏఎస్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 9,:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు దోహదపడతాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని చిత్రా మిశ్రా ఐఏఎస్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఐ టీ డి ఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో ఈనెల 7నుండి 9వరకు సంస్కృతి సాంప్రదాయ నృత్యాలతో ఆట పాటలతో క్రీడా నైపుణ్యాలతో అట్టహాసంగా నిర్వహించారు. క్రీడల చివరి రోజైన శుక్రవారం ఏర్పాటుచేసిన ముగింపు సమావేశానికి పిఓ చిత్ర మిశ్రా ఐఏఎస్ హాజరై మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజమే అని అన్నారు. విజయం సాధించడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ క్రీడాలలో 14 సం. బాల బాలికల కబడ్డీ పోటీలో ప్లేన్ ఏరియా మొదటి బహుమతి,



రెండవ బహుమతి ఉట్నూర్, మూడవ బహుమతి ఏటూరునాగారం గెలువగా బాలికల లో భద్రాచలం 1,ఏటూరునాగారం 2,ఉట్నూర్ 3 గెలిచాయి, వాలీబాల్ 14బాలబాలికలలో ఉట్నూర్ 1,భద్రాచలం 2,ఏటూరు నాగారం 3 గెలవగా బాలికలలో భద్రాచలం 1,ఏటూరునాగారం 2,ఉట్నూర్ 3గెలిచాయి 17సం. విభాగం వాలిబాల్ పోటీలో బాయ్స్ భద్రాచలం 1,ఏటూరు నాగారం 2,ప్లేనేరియా 3 గెలిచి సత్తా చాటాయి బాలికలలో ఉట్నూర్ మెదటి బహుమతి భద్రాచలం రెండు ఏటూరునాగారం మూడవ బహుమతి గెలుచుకున్నాయి ఆలాగే అథ్లెటిక్స్ ఆర్చరి, ఖో ఖో లలో వివిధ జోన్లు గెలుచుకున్నాయి గెలుపొందిన క్రీడాకారులకు డిప్యూటీ డైరెక్టర్ దబ్బకట్ల జనార్ధన్, ఏటీడీఓ దేశి రామ్, ఏటీడీవోలు ఏసీఎంవోలు , మరియు ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత , ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల పిజిహెచ్‌ఎంలు, స్పోర్ట్స్ అధికారులు కన్వీనర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, 200 మంది పీఈటీలు , పి డీలు, 6 జోన్ల నుండి 1800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** శుక్రవారం పి ఆర్ టి యు మండల అధ్యక్షులు అడిచర్ల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెంకటాపూర్ పాఠశాల నందు టిఆర్టియు తెలంగాణ రాష్ట్రం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తాళ్లపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని మరియు పేద, బడుగు,బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అదేవిధంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. అందులో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్రం సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్, స్థానిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు టి రాధిక, సోదర సంఘ బాధ్యులు జనగాం బాబురావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందూరు సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూత్రాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిషోర్ బాబు, మండల అసోసియేట్ అధ్యక్షులు వంచ జితేందర్ రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు దేవభక్తుని పూర్ణిమ, సీనియర్ సంఘ సభ్యులు సిహెచ్ అంబేడ్కర్, బోళ్ల సుధాకర్,జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపూర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎండి ఫరీనా బేగం మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రామప్పలో పాఠశాల విద్యార్థుల సందడి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప దేవాలయంలో శుక్రవారం విద్యార్థుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండి విజ్ఞాన విహారయాత్ర కోసం ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులను తీసుకురావడంతో రామప్ప దేవాలయం జాతరను తలపించింది. దర్శనం చేసుకున్న తలనంతరం విద్యార్థులు దేవాలయం యొక్క శిల్ప సౌందర్యాన్ని అందులోని విజ్ఞానాన్ని గైడ్ లు గోరంట్ల విజయకుమార్, తాడబోయిన వెంకటేష్ ల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం గార్డెన్ లోకి చేరుకొని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆడుతూ పాడుతూ కేరింతలు కొట్టారు. దీంతో రామప్ప దేవాలయం ప్రాంగణం కళకళలాడింది.

## మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన నాగజ్యోతి

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



ఇటీవల మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డిని శుక్ర వారం జిల్లా మాజీ జెడ్పి చైర్పర్సన్ నియోజకవర్గ బి. ఆర్. ఎస్. పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి కుటుంబానికి బి ఆర్ స్ పార్టీ ఇప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లకవత్ నరసింహనాయక్, ఎట్టి జగదీష్ మాజీ ఎంపీటీసీ వెలిశాల స్వరూప,సీనియర్ నాయకులు అజ్మీరా సురేష్, గజ్జి ఎలేందర్, పున్నం, స్వామి నాయక్ రవి, బొల్లం శివ కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు,తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ కళాకారులను గుర్తించాలి

**వెన్నమల్ల. వెంకటేష్**

**కాజిపేట్ జనవరి౦9 (ప్రభాతవార్త)** ఇందిరా పార్క్ ధర్నా చౌక్ హైదరాబాద్ దగ్గర తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తేదీ:2012026 ఉదయం 8:00 గంటలకు జరుగుతున్న పోరు దీక్షలు హనుమకొండ జిల్లాలో ఉన్న కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అనుమకొండ జిల్లా అధ్యక్షులు, వెన్నమల్ల. వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కళాకారులకు 550 ఉద్యోగాలు ఇచ్చారు.అసలైన కళాకారులకు న్యాయం జరగలేదు అన్యాయం జరిగింది ఉద్యమ సమయంలో కాలుకు గజ్జగట్టి భుజాన గొంగడేసి తెలంగాణ రాష్ట్రం రావడానికి పాటలతో ప్రజలను ఉత్తేజపరిచిన అసలైన కళాకారులకు ఉద్యోగాలు రాలేదు కనీసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఈ ప్రజాపాలన ప్రభుత్వంవ1000 మంది కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ పోరు దీక్ష చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు హనుమకొండ జిల్లా నిరుద్యోగ కళాకారుల, అధ్యక్షులు, వెన్నమల్ల.వెంకటేష్,నాగుల.సుధాకర్, కొలిపాక.భాస్కర్, నమిండ్ల. భాస్కర్, దేవేందర్, వైకుంఠం, మద్దెల.రవికుమార్, పాల్గొన్నారు.

## ఆటలు ఆడటం వలన ఒత్తిడి తగ్గుతుంది

మానసిక ఆరోగ్యనికి మేలు జరుగుతుంది..కుంజా సూర్య.

మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సూర్య.

**మంగపేట శుక్రవారం9, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని రాజుపేట గ్రామం లోని పాత సినిమా హాల్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అంబెడ్కర్ యూత్ వారిచే నిర్వహించిన ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యరామ్ హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజుల్లో యువత మత్తు వ్యాసనాలకు అలవాటు కాకుండా, సెల్ ఫోన్ లలో కాకుండా ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని ములుగు జిల్లా కు మంచి పేరు తెచ్చుకొనే విధంగా ఉండాలి క్రీడా పోటీలలో గెలుపు ఓటమి లు అనేవి రెండు ఉంటాయి ఓడిపోయినా జట్లు కుంగిపోకుండా మళ్ళీ



గెలుపునకు కృషి చేయాలి అదేవిధంగా గేమ్స్ ఆడటం వలన మానసికంగా శరీరక దృఢత్వం ఫిట్ నెస్ కలుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రవార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సంబశివారావ్, నల్లెల భరత్ కుమారస్వామి, మరియు జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల సీనియర్ నాయకులు, అంబెడ్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి (1987 ఎస్ఎస్సీ బ్యాచ్) కు చెందిన దండుగుడు రమేష్ ఇంటలిజెన్స్ శాఖ తాను చదివిన ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతను అందించుటకు 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పాఠశాలకు పంపించడంతో జూమ్ మీటింగ్ ద్వారా అట్టి మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో వెంకటాపూర్ ఎంపీవో గి.ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు. జూమ్ సమావేశంలో పాల్గొన్న ఎస్పీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని ఇష్టపడి, కష్టపడి చదువుకొని చదువులో బాగా రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలుపంచు కొన్న మరొక ఎస్. పి.శ్యాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమలోని చిన్నచిన్న లోపాలను సవరించుకొని చదువులో బాగా రాణించాలని సమయము చాలా విలువైనది దానిని చక్కగా సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత స్థాయిలో ఉండేలా కృషి చేయాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఫరీనా బేగం,శశి హెచ్ఎం చెన్నకేశవరావు రి బాబురావు, ఫిరోజ్, కిరణ్, అంబేద్కర్, మహేష్, కిషోర్ బాబు, వేణు, రాజయ్య, జ్యోత్స్న, స్వప్న, స్రవంతి, సుమలత నవీన్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవంతో
## భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి పునాది

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

స్వయం పరిపాలన దినోత్సవం తో భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి పునాది అని వెంకటాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాధిక అన్నారు. శుక్రవారం స్థానిక వెంకటాపూర్ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.స్వయం పరిపాలన దినోత్సవం సదర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సహకారం ,సమన్వయం, బాధ్యతా యుతమైన ప్రవర్తన, త్యాగం, సమయపాలన మరియు క్రమశిక్షణ వంటి ప్రజాస్వామ్య విలువలు అలవాడుతాయని హెడ్ మాస్టర్ రాధిక వివరించారు.స్వయం అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఫరీనా బేగం సీనియర్ ఉపాధ్యాయులు బాబూరావు మాట్లాడుతూ చిన్నారులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్తులో ఉన్నతమైన పదవు



లను అలంకరించి తల్లిదండ్రులకు,పాఠశాలకు, గ్రామానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాబురావు, ఫిరోజ్,కిరణ్ కుమార్,మహేష్, అంబేద్కర్, కిషోర్, జ్యోత్స్న, నవీన్, పి. డి వేణు, విద్యార్థులు శ్రీజ, వర్షిని, జయశ్రీ, అంజలి, హేమశ్రీ, అవంతిక, హారిక, రోషిని, శృతి, స్వాతి, అలేఖ్య, రంజిత్, గీతాంజలి, సాయి శ్రీ, పూజిత, అక్షయ్, తేజశ్రీ, ప్రత్యూష, ఎల్లస్వామి,రాకేష్, మారుతి, ప్రణయ్, శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న
## హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాగూర్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో శాలువాలతో సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ వారి బోటింగ్ షికారు చేశారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, విద్యాశాఖ అధికారులు, తాసిల్దార్ గిరిబాబు ఎస్ఐ చల్ల రాజు, పోలీస్, రెవెన్యూ , దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు ఉన్నారు.

## పసర విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలం పసరా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క, కుమారుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య స్టడీ మెటీరియల్‌ను పసర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ వినియోగించు కొని మంచి



మార్కులు సాధించాలన్నారు. అలాగే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, పసరా సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సౌజన్య పి.ఎ.సి.ఎస్.మాజీ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, సమ్మి రెడ్డి , శ్రీను ,బుర్ర సురేందర్ , మహిళ నాయకురాలు సునీత యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి,యూత్ నాయకులు జక్కు రణదీప్ గౌడ్,గొంది కిరణ్, తాటి రాజు, గాజుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం వార్త

## సీఎం కప్ టార్చ్ ర్యాలీ

పాల్గొన్న ఉపాధ్యాయులు.



**మంగపేట జనవరి9, ప్రభాత వార్త.** మంగపేట మండల కేంద్రంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ కలిసి సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల విద్యాధికారి పోడెం మేనక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహించడం జరుగుచున్నది. కావున గ్రామీణ ప్రాంతాల యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకొని తమ తమ ప్రతిభను నిరూపించుకొని క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి మన రాష్ట్ర పేరు, ప్రఖ్యాతలను ప్రపంచానికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేందర్, వెంకటేశ్వర్లు, నరేష్, శ్యాం ప్రసాద్, సుజాత అలాగే మంగపేట మండల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడమైనది.

## ఈనెల 12న రామప్ప హుండీ లెక్కింపు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలంలోని పాలంపేట గ్రామంలో గల సుప్రసిద్ధ రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 12వ తేదీ సోమవారం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమక్షంలో, రెవెన్యూ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు ఈవో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ హుండీ లెక్కింపులో పాల్గొనాలని శ్రీనివాస్ కోరారు.

## విద్యార్థులకు దుప్పట్లు ఆట బొమ్మల పంపిణీ

హెచ్ఎం శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్.



**మంగపేట జనవరి9, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని కమలాపురం పాఠశాలలో హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపుగా 200 మందికి విద్యార్థులకు దుప్పట్లు, ఆట వస్తువులు టాయ్స్ గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారిచేత సమకూర్చబడినవి గ్రేస్ సర్వీస్ సొసైటీ ఇన్చార్జి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగపేట మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం కోమటిపల్లి అదేవిధంగా బోర్ నర్సాపురం కమలాపురం పాఠశాలలో విద్యార్థులందరికీ కూడా చలికాలం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే ఉంటారు కాబట్టి వారికి దుప్పట్లు, టాయ్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం. ఎంఇఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు ఇప్పటికే అనేక సందర్భాలలో బ్యాగులు పెన్నులు పెన్సిల్లు అలాగే దుప్పట్లు అందించడం చాలా సంతోషమని వారికి ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జిలు ప్రసాదు మరియు ఎలీషా బాబు ఉపాధ్యాయులు ప్రసాద్ నాగలక్ష్మి మోలాలి రాజేశ్వరరావు నర్సింగరావు ప్రేమ్ రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## జాతర పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆ లయ ఆవరణంలో జరుగు తున్న పనులను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శ బరిష్ శుక్రవారం పరిశీలించారు.ముందుగా స్వామి వారిని దర్శిం చుకోగా ఆలయ అర్చకు లు ఆలయ సాంప్రదాయం ప్ర కారం పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు.స్వామి వారి శేష వస్త్రా లతో ఆశీర్వచనం చేసి తీర్థప్ర సాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ఆవరణలో జరుగు తున్న ఏర్పాట్లపై ఆల య ఈవో కందుల సుధాకర్, చైర్మన్ కమ్మ గొని ప్రభాకర్ ను అడిగి తెలుసుకున్నారు.భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఏర్పాట్లు చేసేలా అన్ని శాఖల



అధికారులు సమన్వ యంతో పని చేసి జాతర ను విజయ వంతం చేయాలని ఆదేశం చారు.ఈ కార్యక్రమంలో డిపివో లక్ష్మీ ్మరామాకాంత్, ఆర్డిఓ రమేష్ రాథోడ్, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్.ఇ.మధుసూదన్ రా వు,ఎఇ సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఇ. రవి కుమార్,తహశీల్దార్ విక్రమ్ కుమార్,ఎంపీడీవో నర్మద, ఎస్.ఐ శ్రీనివాస్,ధర్మకర్తల మండలి సభ్యులు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక ప్రమాదం మనందరికీ పాఠం కావాలి

**మద్యం సేవించి వాహనం నడపవద్దు**

**హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి**

**జనవరి 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ ;**

రోడ్డు భద్రత వారోత్సవాలు 2026 సందర్భంగా హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి తల్లిదండ్రులకి సమాజంలోని ప్రతి ఒక్కరికి ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు. 1) ఒక్క నిర్లక్ష ్యం.. వందల కుటుంబాల జీవితాన్ని చిద్రం చేస్తుంది. 2) ఇటీవల తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇద్దరు తాగి రోడ్డు మీదకు రావడం వల్ల జరిగిన ప్రమాదంలో 43 ప్రాణాలు మాయమయ్యాయి. ఆ 43 మంది వెనుక 43 కుటుంబాలు కన్నీరు మునిగిపోయాయి – ప్రతి ఇంట్లో ఆవేదన మాత్రమే మిగిలింది. మరణించిన శంకర్ కుటుంబం కూడా రోడ్డున పడిపోయింది !! ఒక్క తప్పు అడుగు జీవితం మొత్తాన్ని మార్చేసింది.3) బస్ డ్రైవర్, క్లీనర్, యజమాని లారీ యజమాని, డ్రైవర్ – జైలు పాలు అయ్యారు.4) ట్రావెల్స్ యాజమాన్యం కార్యాలయాలు మూసివేయబడ్డాయి వందల ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు.5) మొత్తం 500 కుటుంబాలు ఈ ఒక్క ప్రమాదం వల్ల ఆర్థిక, మానసికంగా కూలిపోయాయి.6) వ్యాపారాలు మూతపడ్డాయి, కుటుంబాలు అప్పుల్లో మునిగిపోయాయి – నెలాఖరులో ఇఎంఐలు, అద్దెలు చెల్లించలేని పరిస్థితి.7) ఇద్దరి నిర్లక్ష ్యం వందల మంది జీవితాన్ని నాశనం చేస్తుందని ఈ సంఘటన మనకు చెబుతోంది.8) తల్లిదండ్రులారా, మన



పిల్లలు రాత్రి 10 దాటిన తర్వాత ఎక్కడ ఉన్నారో గమనించండి.9) నా పిల్లాడు అలాంటివాడు కాదు" అనే నమ్మకాన్ని మించి, "నా పిల్లాడికి జాగ్రత్తగా ఉండమని నేర్పాలి. 10) ముఖ్యమైన విషయం ఏమిటంటే , నేను ప్రత్యక్షంగా హన్మకొండ ట్రాఫిక్ లో డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీ చేస్తున్న సమయం లో గమనించింది ఏమంటే చాలా మంది భర్తలు మద్యం సేవించి వారి భార్య, పిల్లలు ను ఎక్కించుకొని (టోటల్ ఫ్యామిలీ ప్యాక్) వాహనం నడుపుతూ పట్టుబడుతున్నారు .ఇదంతా మీ పిల్లలు గమనిస్తారు. కనుక మీరు మీ పిల్లలని సన్మార్గం లో నడిపించాలంటే ముందు మీరు పాటించాలి. లేదంటే మీ పిల్లలు దారి తప్పడానికి మొదటి కారకులు మీరే. 11) చాలా సందర్భాలలో కుటుంబాన్ని నడిపించే వ్యక్తి ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైనా, లేదా మరణించినా ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా కొన్ని తరాలు వెనుకకు పోతుంది. ఎందుకంటే ఈ రోజుల్లో తల్లి,తండ్రి ఇద్దరూ ఉంటేనే పిల్లల్ని పెంచడం కష్టం గా ఉంటుంది. ఒకవేళ ప్రమాదం లో తండ్రిని కోల్పోతే ఆ కుటుంబం పడే బాధలు చెప్పలేనివి. కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడిపి మీరు ప్రమాదానికి గురికావొద్దు, ఇతరులకు ప్రమాదం కలుగచేయవద్దు అని హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ వారి విన్నపము అని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి ఒక ప్రకటనలో పై విధంగా తెలియజేశారు.

## పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్రం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.

**జనవరి 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని హన్మకొండ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నూతన కార్యవర్గాన్ని పిడిఎస్యు ప్రకటించింది. పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షులుగా: పి.మహేష్, ప్రధాన కార్యదర్శిగా: పొడవంగి నాగరాజుఉపాధ్యక్షులుగా: బోనగిరి మధు (మహబూబాబాద్), జన్నారాపు రాజేశ్వర్ (నిజామాబాద్), డి.శ్రీకాంత్ (మంచిర్యాల), సందీప్ (సంగారెడ్డి) కే.శ్రీనివాస్( హైదరాబాద్) కె.రానా ప్రతాప్ (కరీంనగర్).సహాయ కార్యదర్శిగా: ఆర్.గౌతమ్ కుమార్ (నిజామాబాద్), జి.మస్తాన్ ( ఖమ్మం), జగజంపుల తిరుపతి (ఆసిఫాబాద్),మంద నవీన్ (హైదరాబాద్), దీపాలక్ష్మి ్మ (ఆదిలాబాద్),గుర్రం అజయ్ (వరంగల్).కోశాధికారి:




డి.ప్రణయ్ కుమార్ (భద్రాద్రి కొత్తగూడెం).17 మంది కార్యవర్గ సభ్యులుగా తీగల శ్యామ్, గద్దం గౌతం, కే.ఝాన్సీ (హైదరాబాద్), పుల్లూరి సింహాద్రి (సూర్యాపేట), ప్రిన్స్ (నిజామాబాద్), కార్తీక్ (కామారెడ్డి), మర్రి మహేష్ (వరంగల్), మునగాల మహేష్ (మహబూబాబాద్),పోలే పవన్ (నల్గొండ), రాచకొండ ఉదయ్ (యాదాద్రి భువనగిరి), రెడ్డి చరణ్ (మంచిర్యాల),వెంకటేష్ (నిర్మల్), గణేష్ (ఆదిలాబాద్), శ్రీకాంత్ (సంగారెడ్డి) శ్రీనివాస్ (వికారాబాద్) వెంకటేష్ (వనపర్తి) మొత్తం 31 మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభ విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించింది.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రొఫెసర్ గడ్డం భాస్కర్

**జనవరి 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:శుక్రవారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా 2026 సంవత్సరం క్యాలెండర్ను కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం భాస్కర్ మాట్లాడుతూ కుల బాంధవులకు ఎదో ఒక విధంగా సేవలు చేస్తూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నిత్యం ప్రజల్లో ఉన్నదని తెలుపుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘము ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందులకు కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటిసారి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పూర్తి స్థాయి క్యాలెండర్ ముద్రించడం సంతోషం గా ఉందని తెలిపారు. మరియు జిల్లా కార్యావర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాష్ , ప్రధాన కార్యదర్శి గుర్రపు రాజమోళి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, దేవులపల్లి సాయిరాజ్, కోశాధికారి బుర్ర తిరుపతయ్, ఆర్గనైజేషనల్ కార్యదర్శి కొండబత్తుల రాజమోళి, అసోసియేట్ ప్రెసిడెంట్లు కొంద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిందం లింగమూర్తి, తాటి దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుడికాల సత్యనారాయణ, గద్దం రాజకుమార్, వోడ్నాల వెంకటస్వామి, ముదుతనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 09**

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. రాయపర్తి మండలం,వెంకటేశ్వర పల్లి గ్రామంలోఈ రోజు వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుదగాని కుమారస్వామి అనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసినా,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనుకటి రవీందర్ రెడ్డి, సర్పంచ్ సంకినేని సారయ్య ,ఉప సర్పంచ్ మంద రాజు వార్డు మెంబర్ సుదగాని నారాయణ ,మాజీ ఎంపీటీసీ గోవింద్ ఏసిరెడ్డి మోహన్ రెడ్డి ,నకిరెడ్డి రాజు,మంద.యాకుబ్ రెడ్డి ,అవునూరి శ్రీను,కొనుకటి సోమయ్య, కొనుకటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి ప్రైమరీ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 09**



మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ రాయపర్తి నందు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర గారి అధ్యక్షతన మరియు శ్రీమతి తంగేళ్ల ఉమా దేవి ప్రధానోపాధ్యాయురాలు గారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముందస్తుగా సంక్రాంతి పర్వదినం సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు సకినాలు, గారెలు, మడుగులు ,అరిసెలు, లడ్డూలు, పాయసం, తదితర రుచికరమైన తినుబండారాలు చేసి అలరించారు. పిమ్మట రంగవల్లులు (ముగ్గుల పోటీలు) హరిదాసు కీర్తనలు ,,, పతంగులు, మొదలైన విన్యాసాలతో చిన్నారుల సందడి ప్రతి ఒక్కరిని ఆకర్షింప చేశాయి. .ఈ సందర్భంగా శ్రీ తంగేళ్ళ రవిచంద్ర గారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాధాన్యత అవగాహన పరిచి, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందాలని తెలియజేశారు. ఆ తదుపరి ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర గారు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తంగేళ్ల ఉమా రాణి గారు మరియు ఉపాధ్యాయులు సబిత, అన్నపూర్ణ, అనురాధ, స్వర్ణలత,భాగ్యలక్ష్మి ్మ, జ్యోతి , స్వాతి , స్రవంతి ,రవళి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలిం చిన దేవాదాయ శాఖ సంయు క్త కమిషనర్ రామకృష్ణారావు

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 14వ తేదీ నుండి జరగనున్న బ్ర హ్మోత్సవాల సందర్భంగా ఆ లయ ఆవరణంలో జరుగు తున్న ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఆర్. రామకృష్ణారావు శుక్రవారం పరిశీలించారు.ముందుగా స్వామి వారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు.స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లపై ఆల య ఈవో కందుల సుధాకర్ ను అడిగి తెలుసు కున్నారు. కార్య క్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్, ధర్మకర్తలు ఉన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో జనవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా 2026 సంవత్సరం క్యాలెండర్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ హరిత కాకతీయ హోటల్లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం భాస్కర్ మాట్లాడుతూ కుల బాంధవులకు ఏదో ఒక విధంగా సేవలు చేస్తూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నిత్యం ప్రజల్లో ఉంటుందని అన్నారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేస్తున్న పలు సామజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్యవర్గాన్ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటిసారి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పూర్తి స్థాయి క్యాలెండర్ ముద్రించడం సంతోషమని జిల్లా కార్యావర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీ గుర్రపు రాజమోళి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, కోశాధికారి బుర్ర తిరుపతయ్య, ఆర్గనైజేషనల్ కార్యదర్శి కొండబత్తుల రాజమోళి, అసోసియేట్ ప్రెసిడెంట్లు కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిందం లింగమూర్తి గారు, శ్రీ తాటి దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుడికాల సత్యనారాయణ, గడ్డం రాజకుమార్, వోడ్నాల వెంకటస్వామి, ముదుతనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ పై అవగాహన కార్యక్రమం ఆశా, ఆరోగ్య కార్యకర్తలు,అర్పిలకు అయోడైడ్ వాడకం పై శిక్షణ

వరంగల్ సిటి జనవరి9 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,జిల్లా వెల్ఫేర్ అధికారి అనుమతితో సంయుక్తంగా అయోడిన్ పై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ ఉర్సు కరీమాబాద్ నందు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు ఐటిసి సహకారంతో ఆశీర్వాద స్మార్ట్ ఇండియా క్రింద ఆశా, ఆరోగ్య,మెప్మా ఆర్పి లకు అయోడిన్ లోపము వల్ల ఏర్పడే రుగ్మతలు, అయోడిన్ సాల్ట్ ప్రాముఖ్యత పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడారు. అయోడిన్ లోప నివారణ ప్రతి ఇంటి నుండి మహిళలు ప్రారంభించాలని అన్నారు.అయోడిన్ లోపం వలన అలసట,బరువు తగ్గడం,మానసిక రుగ్మతలు,గర్భవతులకు గర్భాస్రావం,చలికి తట్టుకోకపోవడం, గయిటర్,హైపో థైరాయిడిజం,జుట్టు ఊడిపోవడం,జ్ఞాపకశక్తి తగ్గడం లాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి కుటుంబం అయోడైడ్ ఉప్పును వాడాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ కార్తీక్,ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు లు మాట్లాడుతూ అయోడిన్ సాధారణంగా లభించే పాల ఉత్పత్తి పదార్థాలు,కోడిగుడ్ల,సి ఫుడ్, మాంసకృత్తులు, కూరగాయల,పండ్ల ద్వారా లభిస్తాయని,అవే కాకుండా అయోడైడ్ ఉప్పు వాడిన సరిపోతుందని తెలిపారు. సాధారణ ఉప్పుకు అయోడైడ్ ఉప్పుకు ఉన్న వ్యత్యాసాలు గుర్తించడానికి టెక్నిక్స్ నేర్పడం జరిగింది.ప్రతి కుటుంబము సమతుల్య ఆహారము తీసుకోవడం వలన కార్బోహైడ్రేట్స్,ప్రోటీన్స్, ఫ్యాట్స్,విటమిన్స్ మినరల్స్,ఫైబర్,ద్రవ పదార్థాలను ఎక్కువ ఉండేటట్లు తీసుకొని అయోడైడ్ సమస్య రాకుండా చూసుకోవాలని కోరారు. అసంక్రమిత వ్యాధుల సూపర్వైజర్ సోమేశ్వర్, ఆశా,ఆరోగ్య కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ " ఎల్ బి కాలేజ్ "లో (ఈఎల్టీప) నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్

గీసుగొండ ప్రభాతవార్త



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో "జడ్పీహెచ్ఎస్ "గంగాదేవి పల్లి విద్యార్థిని రీ . నిత్యసీవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే కాంపిటీషన్స్ కు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రజాక్ ,గైడ్ టీచర్ కల్లూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం నిత్యస్విని అభినందించారు.

## ముగ్గులలో మేనేజ్మెంట్ నైపుణ్యాలుదాగి ఉన్నాయి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కే.అనితా రెడ్డి, ముగ్గులలో మానేజ్మెంట్ నైపుణ్యాలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి సారధ్యంలో కళాశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటిలకు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క ముగ్గులు అబ్బుర పరిచాయని కొనియాడారు. ముగ్గుల లో సమన్వయం, లక్ష్యసాధన, రంగులతో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సమయ నిర్వహణ, నెట్వర్కింగ్ వంటి మేనేజ్మెంట్ నైపుణ్యాలు ప్రదర్శింపబడ్డాయి. ఈ పోటీలలో విద్యార్థులు కేవలం కళాత్మకతనే కాకుండా, ఆధునిక పద్ధతులు, వినూత్న ఆవిష్కరణలతో తమ నైపుణ్యాలను కూడా ప్రదర్శించారు. సంక్రాంతి ముగ్గుల ద్వారా జెన్ జి తరగతులు తమ భావాలు, ఆలోచనలను అద్భుతంగా ఆవిష్కరించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా కాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత, మహిళా పి.జి. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య పాల్గొని, విద్యార్థుల సంస్కృతి సంప్రదాయాలపై పట్టు, అవగాహన ను ప్రశంసించారు. 60మందికి పైగా ఎం.కాం, ఎం.బి.ఏ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య పి. వరలక్ష్మీ, డాక్టర్ ప్రగతి, డాక్టర్ ఫణింద్ర కుమార్, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూ వెయిట్ లిఫ్టింగ్ మహిళల పురుషుల జట్టుఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :



భోపాల్లోని, సెజ్ యూనివర్సిటీలో ఈనెల 10నుంచి 15వ తేదీల మధ్య జరుగు, సౌత్జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల, మహిళాల వెయిట్ లిఫ్టింగ్ టీంను ఎంపిక చేసినట్టు, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్కు ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :

ఫిబ్రవరి 12, 13వ తేదీలల్లో కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగు "తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్" కు, ఉన్నత విద్య చైర్మన్, ఆచార్య బాలకిష్టా రెడ్డి ని ఆహ్వానించినట్లు హిస్టరీ విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.





## మొంథా తుఫాన్ బాధితులకు సహాయం చేయండి

వరంగల్ సిటి జనవరి9 ప్రభాతవార్త



మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన వరద బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలనిఎం సి పి ఐ యు జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కెర రామస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరిమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 32వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోటలో ప్రజల స్థానిక సంస్థలపై ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కరీమాబాద్ ఏరియా కార్యదర్శి ఐతం నగేష్,జిల్లా నాయకులు మాట్లాడారు.32 వ డివిజన్ లో తుఫాన్ వల్ల ఇళ్లల్లోకి నీళ్ల చేరి అన్ని విధాలా నష్ట పోయిన వరద బాధితులకు ఇంతవరకు రాకపోవడం తో ఆవేదన చెందుతున్నారని అన్నారు.అధికారులు సర్వే చేసి 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన, ఇప్పటివరకు మా అకౌంట్లో డబ్బులు పడలేదని వరద బాధితులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మాలాంటి పేదలకు అందడం లేదని కమిటీ సభ్యుల ముందు గోడు ను వెల్లడించారు.డివిజన్ లోని సమస్యల ను వెల్లడించి పరిష్కారం అయ్యేలా చూడాలని ఎంసిపిఐయు కమిటీ కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎగ్గని మల్లికార్జున్, మాలి సత్యనారాయణ,చిప్ప సుశీల బాబురావు, సుదర్శన్, స్వప్న, రజిత,రాజేశ్వరి,చంద్రకళ, బేగం,వీరచారి పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల సంబరాలు..!

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం సాంస్కృతిక విభాగం ఐక్య ఏసి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి తెలుగింటి ముందర లొంగిల్లలో ముగ్గులు వేయడం తరతరాలుగా వస్తున్న గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రోజున వేసే రంగురంగుల ముగ్గులు కుటుంబ సభ్యుల మధ్య, సమాజంలో మానవ సంబంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా కలగలిసివుంటాయని ఆమె అన్నారు. నేటితరం విద్యార్థుల్లో సంప్రదాయ కళలపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సాంస్కృతిక విభాగం అధికారులు డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుచరిత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ చందర్, పుల్ల రమేష్, ఐక్య ఏసి అధికారులు డాక్టర్ అంజన్‌రావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- అలరించిన రంగవల్లులు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే ముఖ్యఅంశాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కలెక్టరేట్‌లో టీఎన్‌జీవో వారి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన రంగవల్లుల కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వారి సిబ్బంది వేసిన రంగవల్లులతో






కలెక్టరేట్ సుందరంగా ముస్తాబు అయ్యింది. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సతీమణులు స్వయంగా ప్రతీ ముగ్గుని తిలకించి సంబంధిత శాఖవారు తీసుకున్న అంశాలను వివరిస్తూ వేసిన రంగవల్లులను చూసి మురిసిపోయి ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా వారి సతీమణి సయ్యద్ ఆమ్రిన్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ వారి సతీమణి సరిత పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ రంగవల్లులతో ఆనంద కోలహలంగా కలెక్టరెట్ కనపడుతుందన్నారు. ఎవరి శాఖలకు వారు పరిమితం కాకుండా రంగవల్లులలో కూడా ఇతర శాఖల సంక్షేమ పథకాలను ఆవిష్కరిస్తూ రంగవల్లులు వేయడంపట్ల జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం ప్రాధాన్యత ను తెలపడం అభినందనీయం అన్నారు. ఇదే టీమ్‌వర్క్‌తో గ్రామ, మండల, జిల్లాస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఇదే ఉత్సాహంతో సంక్రాతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ సతీమణి డాక్టర్ సయ్యద్ ఆమ్రిన్ మాట్లాడుతూ సంక్రాతి పండుగ అంతా ఉద్యోగులు వేసిన రంగవల్లులోనే కనపడిందన్నారు. జిల్లా ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ అందరి వారి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ ను జరుపుకోవాలని కోరారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతీ శాఖ పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ రంగవల్లులు వేయడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం రంగవల్లుల పోటీలో ప్రథమ బహుమతి విద్యుత్, పంచాయితీ రాజ్, మెడికల్ అండ్ హెల్త్ శాఖ, ద్వితియ బహుమతి వ్యవసాయ శాఖ, పోలీస్, జనగాం ప్రభుత్వ ఆసుపత్రి, తృతీయ బహుమతి పొందిన జిల్లా రవాణాశాఖ, ఎంసీహెచ్, బిసి వెల్ఫేర్ ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. స్పెషల్ బహుమతిగా కలెక్టరెట్ శానిటేషన్ సిబ్బంది ఉద్యోగులకు అందించారు. ఈ కార్యక్రమం లో డీఆర్‌డీఓ, టీజీఓ అధ్యక్షులు, కార్యదర్శి, టీఎన్‌జీఓ యూనియన్ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# షాడో డీఈఓలుగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి చర్యలుతీసుకోవాలి

**- ఏపీఓగా కొనసాగుతున్న వారిని పాఠశాలకు పంపించాలి**
**- డీటీఎఫ్ జిల్లా కమిటీ**

**జనగామటౌన్, జనవరి 9 ప్రభాతవార్త :**

జిల్లా విద్యాకార్యాలయంపై వచ్చిన ఆరోపణలకు కారకులు ఎవరో గుర్తించి అసలైన షాడో డీఈఓగా వ్యవహరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి. షరీఫ్, ఇప్ప రాంరెడ్డి డీఈఓకు విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాకార్యాలయంలో షాడో డీఈఓల పెత్తనం అంటూ వచ్చిన ఆరోపణలపై విలేకరులతో మాట్లాడుతూ జిల్లా విద్యావ్యవస్థపై వచ్చిన ఆరోపణల్లో నిజమెంతో నిగ్గు తేల్చాలన్నారు. తప్పుడు సమాచారమిస్తూ అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా ఆరు సంవత్సరాలుగా కీర్తి శ్రీధర్ అనే ఉపాధ్యాయుడు అక్రమంగా జిల్లా విద్యా కార్యాలయంలో ఏపీఓగా కొనసాగుతున్నారని, అతడిని పాఠశాలకు పంపిస్తే తప్ప జిల్లా విద్యా కార్యాలయం బాగుపడదని ఆరోపించారు. డిప్యూటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా కార్యాలయాల్లో కొనసాగుతున్న వారిని పాఠశాలకు పంపించాలని విడుదలైన పై అధికారుల ఉత్తర్వులను ప్రస్తుత జిల్లా విద్యాధికారిగానున్న జాయింట్ కలెక్టర్ అమలు చేయాలన్నారు. గత డీఈవోల ముందు సాగిన తమ ఆటలు ప్రస్తుత డీఈవో ముందు సాగకపోవడం కార్యాలయంలోని కొందరికి మింగుడుపడడం లేదన్నారు. గత సంవత్సరం నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఉపాధ్యాయ సర్దుబాట్లు కొన్ని ఈ విద్యాసంవత్సరంలో కూడా కొనసాగుతున్నాయని, వాటిని రద్దుచేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకోవాలన్నారు. జిల్లా విద్యావ్యవస్థపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మీనాక్షీ నాటరాజన్‌తో జరిగిన సమావేశంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, డీసీసీ కమిటీ ఎన్నికలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మున్సిపల్‌పరిధిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి పార్టీ నాయకులు,



కార్యకర్తలు, అనుబంధ సంఘాలను సమన్వయం చేస్తూ సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎన్నికల విజయానికి కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతీవార్డు, ప్రతి డివిజన్ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుతూ ప్రజలమధ్యకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే డీసీసీ కమిటీ ఎన్నికల విషయంలో పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా, సమర్థవంతమైన ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులతో కమిటీని బలోపేతం చేయాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంలో డీసీసీ కమిటీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఉపాధి హామీపథకానికి సంబంధించి కొత్త చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈనెల 20నుంచి 30వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి, కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## క్రాంతి యువజనసంఘం అధ్యక్షునిగా పన్నీర్



**నర్మెట, జనవరి 9 ప్రభాతవార్త :**

మండలంలోని హనుమంతపూర్ గ్రామంలో శుక్రవారం క్రాంతి యువజన సంఘం అధ్యక్షునిగా పన్నీర్ అరవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు ఇట్టబోయిన రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా రామగుండం గణేష్, శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా పవన్, కోశాధికారిగా రాయారపు ఉదయ్, క్రీడల నిర్వహకులుగా మాచర్ల గణేష్, సోషల్ మీడియా కాల్వ శ్రావణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



జనగామ వార్త



## గర్భస్థ శిశు లింగనిర్ధారణ నేరం



**జనగామటౌన్, జనవరి 9 ప్రభాతవార్త :**

లింగ ఆధారిత గర్భస్థ శిశు లింగ నిర్ధారణను అరికట్టేందుకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పీసీ పీఎన్‌డీటీ చట్టం1994పై జిల్లా స్థాయి సముచిత అధికారి (డీఎల్ఎ) సమావేశం షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం అమలుపై సమీక్ష నిర్వహించి లింగ ఆధారిత గర్భస్థ శిశు లింగ నిర్ధారణను అరికట్టేందుకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాల పనితీరు, నమోదుస్థితి, తనిఖీలు, రికార్డుల నిర్వహణ, చట్ట ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలను వివరంగా సమీక్షించారు. చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించేలా నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారుఅలాగే బాలికల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. మల్లికార్జున్ రావు, ఆరోగ్యశాఖతో పాటు ఇతర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## వైన్‌షాపు నిర్వాహకుడిని బెదిరించిన నలుగురిపై కేసునమోదు



**తరిగొప్పుల, జనవరి 9 ప్రభాతవార్త :**

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టుచేసినట్లు ఎస్సై శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల మండలకేంద్రంలోని సత్య వైన్ షాప్ లో షాపు నిర్వాహకుడిని బెదిరించినందున బాధితుడి ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు నలుగురి వ్యక్తులను జనగామ సబ్ జైల్‌కు పంపినట్లు పేర్కొన్నారు. రిమాండ్ అయినవారిలో పాల వ్యాపారి కర్ణ కంటి రాజేంద్రప్రసాద్, అక్షర విజేత విలేఖరి బాధవత్ అనిల్ కుమార్, సాక్షి విలేఖరి బైరి శ్రీకాంత్, తరిగొప్పుల గ్రామ ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్ ఉన్నారని తెలిపారు.

## కొన్నె గ్రామంలో శత చండీయాగ మహోత్సవం

**బచ్చన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కోన్నే గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శత చండీయాగ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కోరారు. అనంతరం పూజారి హనుమంతరావు సిద్దు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు సర్పంచ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వేముల లక్ష్మణ్‌గౌడ్, వార్డ్ నెంబర్ కుందారపు సునీత గోపాల్, కందుకూరి లక్ష్మీ ఎల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలంలోని శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులలో అలరించారు విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు విద్యార్థులకు పతంగి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సందర్భంగా జరుపుకునే సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ రైతుల పండుగగా జరుపుకుంటారని పేర్కొన్నారు. భోగి సంక్రాంతి



కనుమ మూడు రోజుల వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. సంక్రాంతి పండుగకు హరిదాస కీర్తనలు గంగిరెద్దుల ఆటల గురించి వివరించారు. ముగ్గుల పోటీలలో పతంగి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పాఠశాలలో బసవన్నల వేషధారణలో



విద్యార్థులు పాఠశాలకు వచ్చారు. బసవన్నల వేషధారణలో వచ్చిన విద్యార్థులు మరియు పాఠశాల యజమాన్యం ఎద్దుల బండి పై ప్రయాణం చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత, బిక్షపతి, ప్రిన్సిపల్ స్రవంతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేటను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

## -ఎమ్మెల్యే మాధవరెడ్డి

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

నర్సంపేటను అభివృద్ధి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీనేనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు పట్టణంలోని అభివృద్ధి పనులను చేస్తున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఇద్దరు చైర్మన్లు ఉన్నప్పటికీ అధికారం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ తట్టెడు మట్టి కూడా పోయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని దాదాపు 80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరుగుతున్నాయని, నర్సంపేట పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి మాదన్నపేట వరకు 60 ఫీట్ల సిసి రోడ్డు



ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి 9 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు ప్రారంభించామని, అంతర్గత పట్టణంలో 40 కోట్లతో డ్రైనేజీ పనులు సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని మహేశ్వరం నుండి పర్శ నాయక్ తండ వరకు సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణం సెంటర్ లైటింగ్స్ లకు 10 కోట్ల రూపాయలు, ముగ్ధంపురం రాజ పల్లె వరకు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణానికి 8 కోట్ల రూపాయలు, తో అభివృద్ధి పనులు చేస్తున్నామని జీవోలు టెండర్లు సైతం పూర్తయి పనులు కొనసాగుతున్నాయని, ఇది ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో తప్పుడు జీవోలు తెచ్చి ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టారు తప్ప ఏ ఒక్క పని చేయలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి హడావుడిగా ప్రారంభించారే తప్ప అందులో ఎలాంటి మిషనరీ కానీ పనులకు సంబంధించిన బిల్లులు గాని చెల్లించలేదని మా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బిల్లులు చెల్లించి మరో 150 కోట్ల రూపాయలతో కాలేజీకి నర్సింగ్ కాలేజీకి ముఖ్యమంత్రిచే శిలాఫలకం వేయించామని, 9 కోట్ల రూపాయలతో ఆసుపత్రిలో మిషనరీని తెప్పించుటకు ముఖ్యమంత్రి ఆమోదం తెచ్చామని అన్నారు. నర్సంపేట పట్టణ ప్రజల దాహాన్ని తీర్చడానికి అశోక్ నగర్ వద్ద ఉన్న డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టును పునర్ధరించి నర్సంపేట పట్టణ ప్రజలకు360 రోజులు నిరంతరాయంగా త్రాగు నీరు ఇవ్వడానికి 9 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని రాబోయే వేసవిలో ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందిస్తామని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తాం చేసేదే చెప్తామని దొంతి మాధవరెడ్డి గారు అన్నారు. నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి పట్టు ఉందని 30 స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు, నిరంతరం రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చైర్మన్లు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు మున్సిపల్ ఎన్నికల ఓట్లు సీట్లు అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి గెలవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరి గిం ది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో



అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని చెప్పుతున్న ఆచరణలో అవి ఎవరి జేబులు నిండుతున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్న వత్తాసు పలుకుతున్నారే తప్ప అడ్డుకునే పరిస్థితి లేదన్నారు. పైగా మాదన్నపేట నాగుర్లపల్లె ముత్తోజిపేట మహేశ్వరం రాజ పల్లె మరికొన్ని గ్రామాలను విలీనం చేసి ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని కలిసి వచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నిస్తుందని లేకపోతే ఒంటరిగానైనా పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య పట్టణ నాయకులు వీర్ల రాజు గడ్డం స్వరూప పుట్టపాక సునీత చామంతుల రతన్ పిట్టల యాకయ్య గడ్డం పవన్ బెజ్జంకి రాజేష్ విజయ రవి రమేష్ సదానందం పద్మ కుమారస్వామి తదితరులతోపాటు విలీన గ్రామాల, పట్టణ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బిఆర్ఎస్ నుండి పలువురి బహిష్కరణ

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పట్టణ నాయకులు బండి రమేష్, పట్టణ యువజన నాయకులు బండి సందీప్ గత కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున బీఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు నేటి నుండి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తెలిపారు.

## పాపయ్యపేటలో ఘనంగా రంగవల్లిక పోటీలు

**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**



మండలంలోని పాపయ్యపేట జడ్పిహెచ్ఎస్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థినీలు చురుకుగా పాల్గొని ముగ్గులు వేశారు. ప్రథమ బహుమతి కే.స్నేహిత, డీ.అపరంజి, ద్వితీయ బీ.చాందిని, వెన్నెల, తృతీయ బీ.నందిని, శ్రీలక్ష్మిలు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.కృష్ణమూర్తి, సీహెచ్ హరి, బీ.బిక్షపతి, జీ.శ్రీనివాస్, షాహేదా, మధు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల్లో శుక్రవారం టిఎస్‌యుటిఎఫ్ డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, మధ్యాహ్నభోజనం ప్రభుత్వమే అందిస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ మండల అధ్యక్షుడు నాంపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి వేముల మహేష్, ఉపాద్యాయులు ఎస్‌కే. అహ్మద్, సుశీల, జుమ్మిలాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు క్రమ పద్ధతిలో యూరియా బస్తాలు తీసుకోవాలి

**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**



రైతులు క్రమ పద్ధతిలో ఉండి యూరియా బస్తాలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు యూరియా బస్తాలు టోకెన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ప్రతి రైతుకు అందే విధంగా చేస్తామన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు యూరియాను అందే విధంగా చేస్తామన్నారు. లైన్లో నిలబడి ఇబ్బందులు పడవద్దన్నారు. 5000 బస్తాలను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్యామ్ సి ఓ బిక్షపతి, ఏఈఓ హనుమంతు, విజయ్ నాయక్, రాజేష్, సిబ్బంది రాజేష్, రాజబాబు, రవి, పోలీసులు అశోక్, రెవెన్యూ సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో పద్మశాలీలు కీలక పాత్ర పోషించాలి

**టిపియుఎస్ ఆధ్వర్యంలో**

**క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం**



భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరు కాగా విశిష్ట అతిథులుగా పిట్ట ఉమాదేవి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, వేముల శ్రీనివాస్ జిల్లా ఎక్సైజ్ అధికారి , బూర్ల కృష్ణప్రసాద్ డీజీఎం,, కటకబత్తి ని ఉమామహేశ్వరి కె టి పి పి డి ఇ, కస్తూరి లక్ష్మణ్ , కొండ రాజ్ కుమార్ , కాలరీ మేనేజర్ మేనేజర్ గుళ్ళపెల్లి సంపత్ , వరంగల్ జిల్లా సెక్రటరీ గుర్రపు రాజమౌళి,తిరుపతయ్య , కొండ బత్తుల రాజమౌళి తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులు సంఘం శ్రేయస్సు కోసం, పేద విద్యార్థులకు మరియు పేద పద్మశాలి కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ వారికి వెన్ను దన్నుగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉత్తమంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను, పదోన్నతి పొందినవారికి, పదవి విరమణ పొందినవారికి, గ్రూప్స్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు పొందిన పద్మశాలి ముద్దు బిడ్డలను ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల రాజా రవితేజ, జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షులు కుసుమ సుధాకర్, దుంప రాజు, శకుంతల దేవి, పేరాల రవి, జాయింట్ సెక్రెటరీలు కోటేశ్వర్ రావు గారు , దాసి విశ్వనాథం, తన్నీరు ప్రకాష్, మొతుకురి కోటి, మంతెన ఆనంద్ గార్లు ఆర్గనైజింగ్ సెక్రెటరీ తుల శ్రీనివాస్, నామాని ప్రతాప్, ఆడెపు సంతోష్, డా, ప్రశాంత్, గుండా వీరస్వామి, పబ్లిసిటీ సెక్రెటరీ కొలిపాక ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీ గుండెటి అనీష్, కందకట్ల రవీందర్, అంకం సురేష్, ఎ. నాగరాజు ,బదుగు వెంకటేశం, వెల్దండి శ్రీహరి, మెండే నరేష్, చీకటి వంశీ, నాగుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి స్కూల్లో సంక్రాంతి సంబరాలు

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యూస్నీ రాణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా లక్ష్మీ మ్ శివాని కీర్తి నిహారిక ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుపొందారు.

## యం.పి.పి.యస్ ఆరెపల్లి (ఎం) ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



మొగుళ్లపల్లి, జనవరి 09,:

యం.పి.పి.యస్ ఆరెపల్లి (ఎం) ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రము లలో సంక్రాంతి సంబురాలను ఉపాధ్యాయులు వి.లావణ్య, టి. శ్రీధర్,అంగన్వాడి సూపర్వైజర్ మాధవి అంగన్వాడీ టీచర్ స్వప్న,మరియు తల్లి దండ్రులు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముగ్గుల పోటీలతో, హరిదాసుల కీర్తనలతో సంక్రాంతి సంబరాలను సంతోషంగా నిర్వహించారు.అంగన్వాడి పిల్లలం దరికి భోగి పండ్లు పోయటం మన సాంప్రదాయాలను వైభవంగా జరుపుకున్నారు.

## గెలుపొందిన సర్పంచులకు ఘన సన్మానం

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త



స్థానిక సంస్థల(గ్రామ పంచాయతీ) ఎన్నికల్లో భూపాలపల్లి మండలంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించడం జరిగింది. జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరఫున జిల్లా గౌరవ అధ్యక్షులు పెంచాల. లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఇందారపు.రాములు , ట్రెజరరీ తోట.నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి కట్ల.సందీప్.భూపాలపల్లి మండల అధ్యక్షులు ఆలేటి. దేవేందర్, సోషల్ మీడియా కన్వీనర్ ర్యాకం.శశిధర్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారు లను ప్రోత్సహిం చడం జరుగుతుం దని భూపా లపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ప్రతిభ పాటవాలను వెలికితీయడం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కాగా ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 150 మంది క్రీడాకారులు హాజరు కాగా 30 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 18 జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 30 మంది క్రీడాకారులను పంపించడం జరుగుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వంతకాని సమ్మయ్య ,ఉపాధ్యక్షులు జాగర అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం పిలుస్తోంది

**5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు**

**జనవరి 21వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష**

**జిల్లావ్యాప్తంగా 7గురుకులాలు**

మొగుళ్లపల్లి, జనవరి 09, ప్రభాత వార్త:

202627 విద్యాసంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. 5 నుంచి 9వ తరగతి వరకు చేరే విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డు, మొబైల్ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి ఉంటుంది. 5వ నుంచి 9వ తరగతులకు దరఖాస్తులను స్వీకరించి అర్హత పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 7 గురుకులాలుఉన్నాయి.ఒక్కో గురుకులంలో 80 సీట్లు ఉంటాయి.మొదలైన దరఖాస్తుల స్వీకరణ......2025 డిసెంబర్ 11వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైంది.జనవరి 21వ తేదీ దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు ముందుగా మీ సేవాకేంద్రాల ద్వారా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుంది.అవసరమైన సర్టిఫికెట్లు.....ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోన ఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం.'ఆధార్ కార్డుతోపాటు మొబైల్ నంబర్, ఒక దరఖాస్తుకు మాత్రమే పని చేస్తుంది. (ఓటీపీతో లాగిన్ అవ్వాలి) విద్యార్థి ఫొటోతోపాటు గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు ఉండాలి. పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు మాత్రమే ఉండాలి..సద్వినియోగం చేసుకోవాలి.....గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలి.అన్ని పత్రాలతో మీ సేవ మరియు ఆన్లైన్ కేంద్రాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

# చర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో శుక్రవారం రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కల్వరి గాస్పల్ చర్చ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలూ సమాజానికి శాంతి, ఐక్యత, సేవా భావాన్ని బోధిస్తాయన్నారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే విధంగా చర్చి నిర్మాణం జరగడం ఆనందకరమని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడటం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు...దైనందినిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో నూతనంగా ముద్రించిన దైనందినిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సాయిబాబా బోధనలు సమాజానికి శాంతి, సేవా భావం, మానవత్వాన్ని ప్రసాదిస్తాయని అన్నారు. దైనందిని ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు, పూజా విధానాలు మరింత చేరువవుతాయని తెలిపారు. భక్తి, నైతిక విలువలు పెంపొందే కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు...వీ ఆర్ ఫ్యామిలీ మార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్భూపాలపల్లి పోలీస్ స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వీ ఆర్ ఫ్యామిలీ మార్ట్(పీపుల్స్ స్టోర్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు...సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్భూపాలపల్లి క్రిష్ణకాలనీ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోనే క్రీడల్లో ప్రతిభను వెలికితీసేలా ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మౌలిక వసతులపై ఎమ్మెల్యే వివరించారు.

## టెట్ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

**ఎస్టీయూ జయశంకర్**

**భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్**

మొగుళ్లపల్లి, జనవరి 09,:




30 సంవత్సరాల నుండి అన్ని విద్యార్హతలతో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం కాబడి విద్యా క్షేత్రంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టువంటి ఉపాధ్యాయులను మధ్యంతరంగా టెట్ పరీక్ష రాయాలని అందులో ఉత్తీర్ణత సాధిస్తేనే ఉద్యోగంలో కొనసాగించాలి అని అనడం సరికాదని ఇట్టి విషయాన్ని వ్యతిరేకిస్తూ మొగుళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గిరిగి నుండి మినహాయించాలని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కుర్రే ప్రవీణ్ పాల్గొని ప్రభుత్వం ఇకనైనా కలుగజేసుకొని టెట్టు నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు.

## సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న సింగిల్‌విండో మాజీ చైర్మన్

బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:



బయ్యారం మండలం జగ్గుతండాకు చెందిన ధరంసోత్ ఉపారమేష్ దంపతులు సమ్మక్క సారక్క దేవతలను పూజిస్తూ గద్దెలను నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం సింగిల్‌విండో మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు శ్రీసమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. అనంతరం ఆ దంపతులు మూల మధుకర్‌రెడ్డి, బిజ్జా వెంకటేశ్వర్లు, అంగిరేకుల నాగేశ్వరరావు, సొసైటి మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్దిసభ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది సభ పోస్టర్‌ను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐ 100సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాందెడ్ల పద్మ, గంగరబోయిన రాజు, రైతు సంఘం మండల అధ్యక్షుడు మందనపు రాజు, ములపూరి లక్ష్మి, నారాయణ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రవి, సారయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలకు నేడు రెండో శనివారం సందర్భంగా సబ్‌స్టేషన్ మరామత్తుల కొరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ తీగెల మరామత్తులు, నూతన పోల్స్ వేయడం తదితర పనుల నేపథ్యంలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 12న జాబ్ మేళ

మహబూబాబాద్ టౌన్,జనవరి9,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 12న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌గా మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, మరిపెడ, సీరోలు, కురవి, గార్ల, బయ్యారం, చిన్నగూడూరు ప్రదేశాలలో పనిచేయుటకు ఏదైనా డిగ్రీ అర్హత ఉండి 20-30 సంవత్సరాలు కలిగిన పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 12న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 25లో సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

## మంత్రి పొంగులేటిని కలసిన సర్పంచ్ రాంసింగ్

గార్ల,జనవరి9,ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన సభకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మద్రిగూడెం సర్పంచ్ భూక్య రాంసింగ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి పోరిక బలరాంనాయక్‌తో మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. అనంతరం మద్రిగూడెం పంచాయతీ సర్పంచ్ భూక్య రాంసింగ్‌ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి పోరిక బలరాంనాయక్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు, సొసైటి చైర్మన్ దుర్గాప్రసాద్, నాయకులు వెంకటరెడ్డి, ఝాన్సీ లక్ష్మి, కృష్ణగౌడ్, శ్రీను, మద్రిగూడెం ఉపసర్పంచ్ జిల్లి, వార్డు సభ్యులు అశోక్, లాల్‌సింగ్, పృధ్వి, రవి, పార్వతి, మీనాక్షి, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు పాపాబాయి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో, అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2026నూతన సంవత్సర క్యాలెండర్ బయ్యారం ఎంపిడివో దీపిక, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పండిత ఉపాధ్యాయులకు ఎలాంటి కష్టంలోనైనా వెన్నుదన్నుగా ఉండేది ఏకైక సంఘం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అని గుర్తుచేశారు. ప్రభుత్వం డిఏలను మంజూరు చేయాలని, పిఆర్సి అమలుకు ప్రభుత్వం డిఏ లను మంజూరు చేయాలని, పిఆర్సి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిజి హెచ్ఎం లక్ష్మణరావు, రవీందర్, హత్తిరాం, వనజ, గాయత్రి, సునిత, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బిక్కమ్ కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:

బయ్యారం గ్రామపంచాయతీ ముస్తాఫానగర్‌కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్.బిక్కమ్ ఇటీవల ఖమ్మంలో మృతిచెందారు. శుక్రవారం బిక్కమ్ దశదిన కర్మలలో భాగంగా బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్ నాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ముస్తాఫానగర్‌కు చెందిన ఎస్.కె బాషా నానమ్మ ఇటీవలే హార్ట్ స్ట్రోక్‌తో చనిపోయిన సందర్భంగా వారి దశదిన కర్మలలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామునాయక్, ప్రమోద్‌రెడ్డి, రవీందర్, కాశీరాం, కమల్, సతీష్, బాషా తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గార్ల పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

గార్ల,జనవరి9,ప్రభాతవార్త:



మండలంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు వివిధ రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 10 నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రభుత్వం ప్రకటించంతో పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, హెడ్మాస్టర్ సంజీవరెడ్డి అధ్యక్షతన ముందస్తు రంగోలీ సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. అదేవిధంగా నిర్మల హైస్కూల్లో కరస్పాండెంట్ మెర్సి, ప్రిన్సిపల్ జెన్సి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి హతిరాంనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు వేసిన రంగోలిని తిలకించి వారి సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి9,ప్రభాతవార్త:



ప్రభుత్వం కల్పిస్తున్న కూరగాయాల సాగు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. శుక్రవారం జిల్లాలోని పలు మండలాల్లో సాగులో ఉన్న కూరగాయల సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయాల సాగుకు ఏకరానికి రూ.2100, అంతర పంటల సాగుకు ఏకరానికి రూ.10,000/- రాయితీ కల్పిస్తుందన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి ఆరోగ్యంగా ఉండడానికి పోషకాలు అందించే పండ్లతోటలు జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ప్యాషన్ ఫ్రూట్, కూరగాయాలు, ఆకుకూరలు, మునగ, వెదురు తదితర పంటలను సాగుచేయాలని తద్వారా ఏకరానికి లక్ష నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బొమ్మగాని నర్సింహరావు, నాగేశ్వరరావు, ఉమ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**-జిల్లా ఎస్పి శబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



వార్త తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్-2026 మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలను పత్రికలో ప్రచురించి అవి పరిష్కరించేలా కృషిచేయడం అభినందనీయం అన్నారు. వార్త జిల్లా బ్యూరో ఆకుల రమేష్, తొర్రూరు ఆర్.సి ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ఆయా మండలాల విలేకరులు సంకపల్లి సుమన్‌రెడ్డి, సత్యనారాయణ, రాజేష్, అశోక్, సాంబయ్య, కెమెరామెన్ వేణు పాల్గొన్నారు.

## కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రదానం

నెల్లికుదురు,జనవరి 9,ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తుగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ



పోటీలలో కళాశాల విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి పండుగ ప్రత్యేకతను, వ్యవసాయ ప్రాముఖ్యతను, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన రంగురంగుల ముగ్గులు వేసి తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ......సంక్రాంతి వంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తాయని అన్నారు. విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు సంప్రదాయ విలువలను కూడా అలవర్చుకోవాలని, ఇటువంటి కార్యక్రమాలు వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు యువతలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల అంతర్లీన ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బండి శ్రీనివాస్, ముక్కెర ప్రకాష్ బాబు, బంటు కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు,

## విజయవంతమైన జాబ్ మేళా

నెల్లికుదురు,జనవరి 9,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగాకూటి శ్రీనివాసరెడ్డి, శ్రీ. చిర్ర రమేష్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ......జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి అని ప్రిన్సిపాల్ అన్నారు. జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హోస్టు, ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి ఉద్యోగ అవకాశాల కోసం ఉన్న ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు 100!! చూపిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్స్ నందు ఉద్యోగ అవకాశాల వేదికలో షాద్నగర్ సెంటర్ శిక్షణ నిపుణులు భాను ప్రకాష్, సామాజిక మాధ్యమాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ సాగులో యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

### ఏవో వినయ్ కుమార్

నరసింహుల పేట జనవరి 9 ప్రభాత వార్త

వ్యవసాయ సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని



మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు శుక్రవారం పెద్ద నాగరాజ్ స్టేజి గ్రామపంచాయతీ పరిధిలో డ్రమ్ము సీడ్ వరి నాటు కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంట సాగులో కూలీల కొరత లేకుండా ఖర్చు లేకుండా అధిక దిగుబలు సాధించాలంటే డ్రమ్స్ ద్వారా వరి నాటు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతు అల్లిపురం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

### తాసిల్దార్ రమేష్ బాబు

నరసింహుల పేట జనవరి 9 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధన మేరకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఆకేరు



వాగు ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తాసిల్దార్ రమేష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని వంతడ పల గ్రామంలో అక్రమంగా నిలువ ఉన్న ఇసుక డంపులను రెవెన్యూ మైనింగ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఏడు ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు ఈ దాడుల్లో ఆర్ఐ అ ఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### సర్పంచి రాజేందర్ నాయక్

నరసింహుల పేట జనవరి 9 ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో లోక్యతండ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్ అజ్మీర రాజేందర్ నాయక్ అన్నారు. శుక్రవారం లోక్యతండ గ్రామపం చాయతీ ఆవరణలో డ్వాక్రా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాందాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి నాయక్ వార్డు సభ్యులు అనిల్ కుమార్ శిరీష వీరన్న సుధాకర్ నందిని దేవి మహిళలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి సీఎం కప్ టార్చ్ ర్యాలీ

ఇనుగుర్తి, జనవరి 9, ప్రభాతవార్త:

యువతీ యువకులలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన "సీఎం కప్" టార్చ్ ర్యాలీ శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చేరుకుంది.. ఇనుగుర్తి ఎస్సై గంగారపు




కరుణాకర్, స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ టార్చి ర్యాలీని స్థానిక గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మార్వో కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులను, విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. సీఎం కప్ క్రీడలు రెండో సెషన్ లో భాగంగా సీఎం కప్ టార్చి ర్యాలీ మన మండలానికి రావడం స్వాగతించాల్సిన విషయమని, క్రీడల పట్ల ఆసక్తి కలగడానికి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి సీఎం కప్ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ, జాతీయ క్రీడాకారులకు నగదు పురస్కారం అందజేస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ మరియు స్పోర్ట్స్ స్కూల్ లను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆయా కళాశాలలు, పాఠశాలలో క్రీడల్లో రాణించడానికి మెలుకువలు నేర్చుకోవడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాగా స్థానిక ఎంఈఓ రూపారాణి మాట్లాడుతూ.. ఈనెల 8 వ తేదీ ఈ టార్చి ర్యాలీని కలెక్టర్ కార్యాలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించారని, సీఎం కప్ లాంటి క్రీడలు విద్యార్థి దశ నుండే క్రీడలను భాగం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం.. టార్చి ర్యాలీ పెద్ద బస్టాండ్ సెంటర్ వైపు ఉత్సాహంగా కదిలారు.

## రోడ్డు భద్రత నియమాలపై డ్రైవర్లకు అవగాహన....

తొర్రూరు జనవరి09 ప్రభాత వార్త

ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తొర్రూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ధీరజ్ కుమార్ అన్నారు శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా తొర్రూరు పట్టణంలో ఆటో, టాక్సీ,డీసీఎం వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, అధిక వేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు ఎప్పటికప్పుడు సరైన విధంగా ఉంచుకోవాలని సూచించారు.డ్రైవర్లు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గణేష్, ఎస్సై ఉపేందర్, లాయర్లు రామకృష్ణ, గౌస్, పోలీసు సిబ్బంది, సంబంధిత అధికారులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# మాంజా అమ్మకాలపై అటవీ అధికారుల నిఘా

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

గాలిపటాలను ఎగురవేసేందుకు ఉపయోగించే మాంజా అమ్మకాలపై అటవీ అధికారులు నిఘా పెట్టారు. పక్షి జాతికి ప్రమాదాన్ని కలిగించే సింథటిక్, గాజుతో తయారు చేసిన పదునైన మాంజా ఉపయోగాన్ని, అమ్మకాలను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో అటవీశాఖ దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా వన్యప్రాణి సంరక్షణ విభాగం




గూడూరు డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో అటవీ అధికారులు గాలిపటాలు, మాంజాలు విక్రయించే దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. గాలిపటాలను ఎగురవేసేందుకు కాటన్ మాంజాలను మాత్రమే వినియోగించాలని, ఎంతో పదునుగా ఉండే సింథటిక్, గాజు మాంజా వాడకం వల్ల ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షి జాతికి ప్రాణాపాయం ఉంటుందని చెపుతూ అటవీ అధికారులు మాంజా వాడకాలపై అవగాహన కలిగిస్తున్నారు. ప్రమాదకరమైన మాంజా వాడకం వల్ల ఏ ప్రాణికైనా నష్టం జరుగుతుందని, అందువల్ల దానిని తయారు చేయడం, వాడడం, అమ్మడం చేయవద్దని కోరారు. హాని కలిగించే మాంజా వాడకం వల్ల ఎక్కడ పక్షులకు గాయాలైనా అందుకు కారణమైన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈమేరకు గూడూరు మండల కేంద్రంలోని వివిధ దుకాణాలను అటవీ అధికారులు సందర్శించి మాంజా విక్రయాలను పరిశీలించారు. నిషేధిత మాంజాకు సంబంధించి అవగాహన కలిగిస్తూ అటవీశాఖ ముద్రించిన ప్లెక్సీలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు శ్రీనివాసన్, మాధవి, బుజ్జిబాబు, ఎఫ్‌బిఓలు శ్రీధర్, శారద, స్వాతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో సిఎం కప్ ర్యాలీ

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

గూడూరులో శుక్రవారం సిఎం కప్ టార్చి ర్యాలీ నిర్వహించారు.




ఈమేరకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి క్రీడా జ్యోతితో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు. సిఎం కప్ టార్చ్ ర్యాలీ ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, సిఐ సూర్యప్రకాష్, ఎమ్మీఓ రవికుమార్, సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలు, జిల్లా క్రీడాధికారి జ్యోతి, ఎస్ఐ రాజమౌళి, హెచ్ఎంలు సుజాత, సత్యనారాయణలతో పాటు పిడిలు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలకు అభినందన

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

ప్రాథమిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పిన్న వయసులోనే కరాటేలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పలు చోట్ల పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించిన మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులను కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.



ఈమేరకు కరాటేలో ప్రతిభ చూపుతున్న విద్యార్థులు, వారిని ప్రోత్సహిస్తున్న హెచ్ఎం మయయ్య బోయిన్ వెంకన్నతో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు రేగ పాపారావు, పెనుక ప్రభాకర్, బొడ మంగీలాల్, అల్లెం వెంకటయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముగ్గులు వేసి గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేసినట్లు హెచ్ఎం వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చుంచ లక్ష్మయ్య, రేగ సాంబయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణి

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

మండలానికి రెండవ విడత ఇందిరమ్మ చీరలు కేటాయించిన క్రమంలో



గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని పొదుపు సంఘాల మహిళలకు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ శుక్రవారం ఇందిరమ్మ చీరలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరెలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, శివరాత్రి సంపత్, ఎండి రసూల్, రాసమల్ల యాకయ్య, విఓఎలు సుధాకర్, సుజాత పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సర్పంచ్ దంపతులను బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# వేపచెట్టులో రేల చెట్టు

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*



వేప చెట్టుకు, రేట చెట్టుకు అవినాభావ సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణాల్లో ఈ రెండు చెట్లను కలిపి పక్కపక్కనే నాటి పెంచుతుంటారు. భక్తితో పూజిస్తుంటారు. అయితే ఈ చెట్ల సహజీవనం మరింత దగ్గరగా మారిన దృశ్యం ఒకటి కనువిందు చేసింది. గూడూరులోని అటవీ కార్యాలయంలో ఉన్న ఓ వేపచెట్టు నుండి రేల చెట్టు పుట్టుకొచ్చి క్రమంగా పెరిగి పెద్దదవుతున్నది. పెరుగుతున్న రేల చెట్టు వేపచెట్టుకు ఒక కొమ్మగా కనిపిస్తూ చూసే వారిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఇదే ఆ దృశ్యం...!

# కేసముద్రం కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

*కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చెరికలు జరిగాయి. కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ తన అనుచరులతో పాటు మరో రెండు వందల మంది కార్యకర్తల తో పార్టీలోకి రాగా పార్టీ కండువా కప్పి శంకర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలను మార్పు మార్పు అంటూ ఆరు గ్యారెంటీలని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు చూసి భయంతో జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు పెట్టకుండా మున్సిపాలిటీ ఎన్నికలకు వచ్చారని అన్నారు. రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం రావాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకునే అవసరం ఉందని తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి నజీర్ అహ్మద్, కమటం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, ఊకంటి యాకూబ్ రెడ్డి, గుగులోత్ వీరు నాయక్, మోడం రవీందర్ గౌడ్, సట్ల వెంకన్న, హరీష్ నాయక్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, సట్ల శ్రీను, గణపారపు రమేష్, ఎన్నమాల ప్రభాకర్, కొమ్ము రాహుల్, ముత్యాల శివకుమార్, తార్ సింగ్, శంకర్ నాయక్, మేకల సురేష్, నూతన సర్పంచులు ఏర్పుల సునీత కుమారస్వామి, ఎదరబోయిన సూరయ్య, భీమా నాయక్, వనపర్తి లలిత, గుగులోత్ సేవేందర్ పాల్గొన్నారు.






# రంగవల్లులు...భోగి మంటలు పాఠశాలల్లో సంబురాలు

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు శుక్రవారం సంక్రాంతి పండుగ సందడికి వేదికగా మారాయి. సంక్రాతి పండుగ సందర్భంగా ఈనెల 10 నుండి ప్రభుత్వం సెలవులు ప్రకటించిన నేపథ్యంలో చివరి పనిదినమైన శుక్రవారం పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాలల ప్రాంగణాలను



రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్దారు. మహిళా ఉపాధ్యాయులు సైతం ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. తీగలవేణి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భోగి మంటల వేడుకను కూడా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా జరుపుకున్నారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణలతో అలరించారు. ఆటపాటలతో కేరింతలు కొడుతూ సంబురాలు చేసుకున్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

*కేసముద్రం, జనవరి 9, ప్రభాతవా*

య్యువత క్రీడల్లో రాణించాలని ఎస్ ఐ క్రాంతి కిరణ్ అన్నారు.




కేసముద్రంలో శుక్రవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. క్రీడల పట్ల ఆసక్తి కలగడానికి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి సీఎం కప్ క్రీడలు ఇంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి, పాఠశాల హెచ్ఎం బి. రాజు, నీలం దుర్గేష్, మేకల వీరన్న, అంబటి మహేందర్ రెడ్డి, ద్రుస్రూ నాయక్ , డి వై ఎస్ ఓ ఓలేటి జ్యోతి, పిడి లు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, దా మల్ల విజయ చందర్, కే పద్మ, స్రవంతి పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

*కొత్తగూడ, జనవరి 9, ప్రభాతవార్త*

కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఎస్సై రాజ్ కుమార్, ఎంఈఓ గుమ్మడి లక్ష్మీ ్మ నారాయణలు ప్రారంభించి మాట్లాడుతూ యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఈ ర్యాలీ చేపట్టిందన్నారు. డి.వై.ఎస్.ఓ డాక్టర్ జ్యోతి క్రీడాజ్యోతిని ఎంపీడీవో దీపికకు అందజేయగా ప్రధాన రహదారిపై ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ స్కూల్ హెచ్ఎం ఆదిలక్ష్మీ ్మ, పిడీ వి. మాధవి, భూర్క నారాయణ, పాల్గొన్నారు.



# ఉజ్వలతో బాలికల భవితకు భరోసా

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 9 ప్రభాతవార్త :**

ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి పోష్‌చట్టం ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 మీద మహిళా ఉద్యోగులకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్ఫెరెన్స్ హల్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారాలకోసం రూపొందించిన పోష్‌చట్టాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమంకోసం ఈ చట్టం




తీసుకువచ్చారన్నారు. జిల్లాలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటుచేసి ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మహిళలకు తాము పనిచేసే ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని తెలిపారు. 70శాతం మంది జిల్లాలో మహిళా ఉద్యోగులు ఉన్నారని, ఈ చట్టం మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహణతోపాటు మహిళా ఉద్యోగుల భద్రత కూడా ముఖ్యమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఈ చట్టం మీద అవగాహన కల్పించాలని ఇంటర్నల్ కమిటీలు అన్ని గ్రామ, మండలస్థాయిలో పూర్తిస్థాయిలో అన్నిచోట్ల ఏర్పాటు కావాలన్నారు. చట్టంలో ఉన్న ప్రతీఅంశం మీద ఎంసీహెచ్‌ఆర్‌డీ నుండి వచ్చిన రీసోర్స్ పర్సన్ మాధురి మహిళా ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం. జిల్లా విద్య, వైద్య, డీఆర్‌డీఓ, డీడబ్ల్యుఓ, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఆడపిల్లలను కాపాడుకునేందుకు రూపొందించిన ఉజ్వల కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను కలెక్టర్, డీసీపీ, వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత శాఖలపరిధిలో ఆడపిల్లల సంరక్షణతోపాటు వారి ఉజ్వలభవిష్యత్‌కు తోడ్పాటు అందించనున్నారు.

# కేజీబీవీ,మోడల్ స్కూల్ హాస్టల్‌లను ఆకస్మిక తనిఖీ

**అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి.**

**గీసుగొండ ప్రభాతవార్త .**

ఈరోజు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గీసుగొండ మండలంలోని వంచనగిరి కే జి బి.వి మోడల్ స్కూల్ హాస్టల్ లను అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీటిలో ప్రధానంగా పాఠశాలల ముందు పరిసరాలు ఎలా ఉన్నాయి, కిచెన్ , స్టోర్ మెయింటె నెన్స్, క్లీనింగ్ ప్రాపర్ గా ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది. డార్మెట్రీస్ అండ్ క్లాస్ రూమ్స్ ఫ్లోరింగ్ లైట్స్ ,డ్బ్ల్యు కిటికీలు సరిగా ఉన్నవా లేవా మెస్టో కిటికీలు సరిగ్గా ఉన్నాయా లేదా అని ప్రధాన విభాగాలపైన దృష్టిని కేంద్రీకరించారు. వీటన్నింటిని పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగింది .వసతి గృహాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలి లేకపోతే పిల్లలు అనారోగ్యాల పాలవుతారు .విద్యార్థుల ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలి బాధ్యతను



వహించాలి ..వంటగది ,స్టోర్ రూములు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని తయారుచేసి పిల్లలకు అందించాలి. మెను ప్రకారము విద్యార్థినిలకు భోజనము వడ్డించాలి. వారు పిల్లలతో కలిసి మాట్లాడి వారి యొక్క యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తదనంతరం వారితో కలిసి భోజనం చేశారు .విద్యార్థులకు ఎలాంటి లోటు పాటలు ఏర్పడ్డ మాకు తెలియచేయాలని వాటిని సమకూర్చే తట్టు చూస్తామన్నారు. ఈ విధంగా పాఠశాల నిర్వహకు లకు తగినటువంటి సూచనలు ఇచ్చారు. బాలికల హాస్టల్స్ కాబట్టి టాయిలెట్స్, వాటర్ మెయింటె నెన్స్ సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ ఇన్స్పెక్షన్ లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , డిప్యూటీ సీఈఓ వసుంధర ,మండల్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ , లీళివీ రియాజుద్దీన్ ,లీశిదీవీ కృష్ణవేణి, లీనివీ ఎస్ రవీందర్, సిఆర్పి వెంకన్న పాల్గొనడం జరిగింది.

# అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-ఆకట్టుకున్న రంగు రంగుల ముగ్గులు**

**-విజేతలకు బహుమతుల ప్రధానం..**

**-దేవరాంపల్లిలో కిశోర బాలికల ఉత్సాహం**

**కాటారం, జనవరి 9, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీపూర్ అంగన్‌వాడీ సెంటర్, దేవరాంపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లబ్దిదారులైన తల్లులు, కిశోర బాలికలు, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను చాటారు.

**-అల్లీపూర్‌లో హోరాహోరీగా పోటీలు..**

అల్లీపూర్ అంగన్‌వాడీ సెంటర్, పాఠశాల ఆవరణలో నిర్వహించిన పోటీలలో పిల్లల తల్లులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.



రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలచిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి చిట్యాల మణిమాల, ద్వితీయ బహుమతి కాజీపేట రజిని, తృతీయ బహుమతి దండ్రు స్వప్నలుగా నిలిచి బహుమతులను కైవసం చేసుకున్నారు.

**-దేవరాంపల్లిలో కిశోర బాలికల సందడి..**

దేవరాంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ లబ్దిదారులైన తల్లులతో పాటు కిశోర బాలికలు కూడా పోటీపడి అందమైన ముగ్గులు వేశారు. గ్రామీణ ప్రాంత కళను, పండుగ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగిన కార్యక్రమం గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకుంది, కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..ఇటువంటి పోటీలు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా, మన సంప్రదాయా లను కాపాడుకోవ డానికి దోహదపడతా యని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు ఎం.శ్రీలత రెడ్డి, కమలాదేవి,, ఆయా రజిత, చిన్నారులు, తల్లులు, కిశోర బాలికలు, పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**-సీనియర్ సివిల్ జడ్జి షాలినీ షకేలీ**

**మహబూబాబాద్ క్రైమ్,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి షాలినీ షకేలీ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ వాహన డ్రైవర్లకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ వాహనదారులు జీబ్రాక్రాసింగ్‌లను వినియోగించాలని, వాహనాలను ఓవర్‌టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించాల్సి న అంశాలు, సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. శీతాకాలం, వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**బయ్యారం,జనవరి9,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. 17శాతం తేమతో తాలు, తరుగు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, మంచు కురుస్తున్నందున ధాన్యం మీద పట్టాలు కప్పి ఉంచాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కేంద్రం నిర్వహకులతో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడుగగా ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి సిబ్బంది గణేష్, ఏఈవో ఫయాజ్, జీపీఓలు, రైతులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# చైనా మంజా ప్రమాదకరం

**-అమ్మకం నిల్వపై నిషేధం**

**-అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన**

**మహదేవపూర్, జనవరి 9, ప్రభాతవార్త**



కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్జీవో చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారులు ఆనంద్, శ్రీలతల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ పక్షులు-వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా చైనా మంజా (సింథటిక్ నైలాన్ గాలిపటం దారం) యొక్క తయారీ, వినియోగం, అమ్మకం, నిల్వ అదేవిధంగా రవాణా పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. చైనా మంజా అత్యంత పదునుగా ఉండటం వల్ల పక్షులు, వన్యప్రాణులు, ద్విచక్ర వాహనదారులు, సాధారణ ప్రజలకు తీవ్ర గాయాలు, ప్రాణాపాయం కలుగుతోందన్నారు. కావున పర్యావరణానికి తీవ్రమైన హాని కలిగిస్తోందని, ప్రభుత్వ నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986, వన్యప్రాణుల సంరక్షణ చట్టం - 1972, భారతీయ శిక్షా సంహిత ఐపీసీలోని సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ మేరకు సంబంధిత సిబ్బందికి తనిఖీలు నిర్వహించి చైనా మంజా అక్రమ వినియోగం, అమ్మకాలపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు, వ్యాపారులు చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణహితమైన కాటన్ ఖాదీ దారాన్ని మాత్రమే వినియోగించాలని వారు కోరారు. చైనా మంజా అక్రమంగా అమ్మకం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప అటవీ శాఖ కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు మంచి అవకాశం

**-మండల విద్యాధికారి**

**మండల రవీందర్ రెడ్డి**

మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త




యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు మంచి అవకాశం అని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలకేంద్రంలో స్థానిక తహసిల్దార్ దండు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన టార్చ్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు, స్థానిక సర్పంచ్ కొండ గొర్ల బాపు ఆధ్వర్యంలో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం పాఠశాల నుండి మహాముత్తారం ప్రధాన కూడలి స్తూపం వరకు టార్చ్ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. ర్యాలీలో కస్తూర్బా విద్యార్థులు మహాముత్తారం హైస్కూల్ విద్యార్థులు ప్రధానంగా పాల్గొన్నారు. ప్రధాన కూడలి మహాముత్తారం వద్ద మండల విద్యాధికారి మాట్లాడుతూ..యువత నందు ప్రతిభను గుర్తించడానికి సీఎం కప్పు ఎంతో ఉపయోగపడుతుందని, అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువత పెద్ద ఎత్తున ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని గ్రామీణ స్థాయిలో సీఎం కప్‌ను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి ఒలంపిక్స్ వరకు వెళ్లే అవకాశం ఈ సీఎం కప్ ద్వారా జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ అన్నారు. యువత పెద్ద ఎత్తున సీఎం కప్పుపై గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం 44 క్రీడా అంశాలకు సంబంధించి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 17 నుండి 22వరకు గ్రామస్థాయిలో, 28 నుండి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేందర్, ఉపాధ్యాయులు జాటోత్ రాంసింగ్, హాట్కర్ దేవ్ సింగ్, భూక్య మంజూల, అజ్మీరా రవీందర్, పీడీలు విజయలక్ష్మి ్మ, వెంకటేశ్వర్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, పీఈటిలు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

మల్హర్‌రావు, జనవరి 9, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో గల బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను ముగ్గులతో నింపారు. హరిదాసుల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు మాట్లాడుతూ..తెలుగువారి ఇండ్లలో భోగభాగ్యాలను నింపే సంక్రాంతి పండుగను రైతులు, ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, చిన్నారులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

**-రెడ్డిపల్లి సర్పంచ్ సాగులం అరుణ-నర్సింగం**

మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త




మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ సాగులం అరుణ-నర్సింగం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్థులతో కలిసి చర్చించారు. ముఖ్యంగా గ్రామంలోని మురుగునీటి కాలువల నిర్వహణ, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..రెడ్డిపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పని చేస్తుందని, ప్రజలందరూ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఉపసర్పంచ్ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి నగేష్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జక్కం రాజేందర్

మల్హర్‌రావు, జనవరి 9, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జక్కం రాజేందర్‌ను మండల బీసీ సంఘం ఇంచార్జ్‌గా నియమించినందుకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీకి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని బీసీల ఐక్యతకు కృషి చేస్తానని జక్కం రాజేందర్ తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

**-శంకరాంపల్లి సర్పంచ్ అజ్మీర కిషన్ నాయక్**

**-జీపీలో తొలి గ్రామ సభ విజయవంతం..**

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం ఐక్యంగా ముందుకు సాగుతుందని శంకరాంపల్లి సర్పంచ్ అజ్మీర కిషన్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ కిషన్ నాయక్ ఉపసర్పంచ్ టేకు సంతోష్, వార్డు సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేయించి, మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉపసర్పంచ్ టేకు సంతోష్ మాట్లాడుతూ..గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు వార్డు సభ్యులందరి సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ..

**-మహాదేవపూర్ మండల కమిటీ**

**ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ..**

**-క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాటారం**

**డిఎస్పి సూర్యనారాయణ**

మహదేవపూర్, జనవరి 9, ప్రభాతవార్త



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండంను కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహదేవపూర్, భూపాలపల్లి సిఐలు వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ జిల్లా కమిటీకి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ..ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కాటారం డిఎస్పికి దాంతోపాటు భూపాలపల్లి సిఐకి అదేవిధంగా మహదేవపూర్ మండల ఎస్ఐ, సిఐలకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. నిరంతరం విద్యారంగా సమస్యల పైన అలుపెరగని పోరాటం ఎస్ఎఫ్ఐ చేస్తుందని అని వారు ఈ సందర్భంగా అన్నారు. భవిష్యత్తులో విద్య రంగ సమస్యలు పరిష్కరించేంత వరకు విద్యార్థుల యొక్క హక్కులను కాపాడడానికి ఎస్ఎఫ్ఐ అనునిత్యం పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ మండల అధ్యక్షుడు శివ కుమార్, మండల కమిటీ సభ్యులు ఎస్కే ఆయేషా, ఎస్కే సన, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# గంటం ఆనందంకు కామధేను నేషనల్ అవార్డు

**-అభినందించిన ఆర్.ఆర్.**

**ఆయుర్వేదిక్ సొసైటీ సభ్యులు**

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త




చిత్తూరు జిల్లా తిరుపతి నగరంలోని కచ్చపె ఆడిటోరియంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో కామధేను అవార్డ్స్-2025 ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేదిక్ క్యాటగిరీ క్రింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన గంట ఆనందం జాతీయ అవార్డ్‌ను అందుకున్నారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్, వరల్డ్ రికార్డ్ కామధేను నేషనల్ అవార్డ్ గ్రహీత, ఆర్.ఆర్. ఆయుర్వేదిక్ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ గుర్తింపు పొందినట్లు ప్రకటించారు. కరోన మెడిసిన్‌తో పాటు డయాబెటిస్, సోరియాసిస్‌తో 12 రకాల కొత్త మెడిసిన్‌లను కనుగొన్నట్లు తెలిపారు. తెలంగాణ ఆయూష్ డిపార్ట్‌మెంట్ ద్వారా పరిశోధన చేయించి అన్ని సక్సెస్ అయినందున కామధేనే నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్‌మెంట్ పరిశోధనలో విజయవంతమైన మెడిసిన్‌లను గుర్తించి, ఈనెల 7న తిరుపతి కచ్చపె ఆడిటోరియంలో వితరించారు. సీఈఓ హైదరాబాద్ సత్మివోలు రాంబాబు, సినీ ఆర్టిస్ట్ బ్రహ్మానందం, బిసివై పార్టీ ప్రెసిడెంట్ బోడె రామచంద్ర యాదవ్, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, టియుడిపి ఛైర్మన్, పుత్తలపట్టు ఎమ్మెల్యేల చేతుల్లో అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఆర్.ఆర్. ఆయుర్వేదిక్ సొసైటీ సభ్యులు, బంధుమిత్రులు ఆనందంని అభినందించారు.

## జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కోరుట్ల విద్యార్థిని ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :



గత మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాలోని విద్యా నికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కోరుట్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల విద్యార్థిని సిరిమల్ల హిమాని గైడ్ టీచర్ చంద నాగరాజు సహకారంతో నదుల పునరుజ్జీవనం కోసం రూపొందించిన మేనేజ్డ్ అక్వీఫెర్ రిఛార్జ్ ప్రాజెక్టు ఇన్ స్పైర్ విభాగంలో ప్రదర్శనిచ్చింది. ఈ ప్రదర్శనలో భాగంగా హిమాని జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యింది ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సిరిమల్ల హిమాని, గైడ్ టీచర్ చంద నాగరాజులను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, బాజోజి శ్రీనివాస్, మండల విద్యాధికారి నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## బంపర్ లక్కీ డ్రా పేరుతో మోసం

గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని బురుగు పల్లి గ్రామంలో మదీనా మటన్ సెంటర్ నిర్వాహకుడు మహమ్మద్ షాదుల్లా అనే వ్యక్తి మదీనా మటన్ సెంటర్ బంపర్ లక్కీ డ్రా అని పేరుతో వంద రూపాయలు పెట్టి ఎవరైనా కూపన్ కొనుగోలు చేస్తే లక్కీ డ్రా పొందిన వారిలో మొదటి బహుమతి పొందిన వారికి కారు, రెండవ బహుమతి పొందిన వారికి మేక,మూడవ బహుమతి పొందిన వారికి రిఫ్రిజిరేటర్, బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నా వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు

## రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కాటారం మండలానికి సముచిత స్థానం..

**-రాష్ట్ర జాయింగ్ సెక్రటరీగా పులి అశోక్**

**-కార్యవర్గ సభ్యునిగా దాసరి గట్టయ్య నియామకం**

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి కుల సంఘం జిల్లా కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కామారపు మురళి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో కాటారం మండలానికి చెందిన పలువురు నాయకులకు రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా పులి అశోక్, రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా దాసరి గట్టయ్య నియమితులయ్యారు. అలాగే జిల్లా కమిటీలో కాటారం మండలం నుండి జిల్లా జాయింట్ సెక్రటరీగా మాచర్ల రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పలాట్రి బలరాంలను ఎంపిక చేశారు. ఈసందర్భంగా కాటారం డివిజన్



నుండి తమ ఎంపికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి నూతన కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుల బాంధవుల అభివృద్ధికి, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి

**అభివృద్ధి చేసి చూపిస్తాము బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మున్సిపాలిటీ నీ బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని, చొప్పదండి పట్టణ రూపురేఖలు మార్చడానికి కృషి చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్ల అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ మున్సిపాలిటీ అభివృద్ధిల కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల కోసం చొప్పదండి ప్రజలంతా ఆలోచించాల్సిన సమయం ఇదని, గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు మున్సిపాలిటీని అప్పగిస్తే చేసింది ఏంటో ఆలోచించాలన్నారు. చొప్పదండి పట్టణం అభివృద్ధిలో వెనుకబడి పోవడానికి కారణం ఆ రెండు పార్టీలే నన్నారు. అందుకే కేంద్రం లో అధికారంలో ఉండి నిధులు తీసుకువచ్చే పార్టీ బిజెపి కి ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, మున్సిపాలిటీకి ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదని ఆయన ఘాటుగా విమర్శించారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే చొప్పదండి అభివృద్ధిని వ్యతిరేకించినట్టేనని, అందుకే చొప్పదండి అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ అండదండలతో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో చొప్పదండి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పం బిజెపికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ , ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దూలం కళ్యాణ్,మండల అధ్యక్షుడు మొగిలి మహేష్,మాజీ మండలాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,మాజీ పట్టణాధ్యక్షులు రాజన్నల రాజు,బత్తిని ప్రశాంత్,జిల్లా నాయకులు గుంజె శ్రీను,మంచికట్ల మల్లేష్,సంగ నరేష్,సమర సింహారెడ్డి,పట్టణ నాయకులు జిట్టా కుమార్,చల్లా అనూష్,బొడిగె సురేష్,అర్ధవెల్లి శ్రీను,ఒలుగొత్తుల సురేష్,దండె మహేష్,శ్రీగాధ హరీష్,రాజేందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# పలిమెలలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

**-ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు**

పలిమెల, జనవరి 9, ప్రభాతవార్త

సీఎం కప్-2026 క్రీడా పోటీల్లో భాగంగా పలిమెల మండలంలో టార్చ్ ర్యాలీ (క్రియేషన్ ఆఫ్ అవార్నెస్) కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలిమెల మండల చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు టార్చ్ ర్యాలీ సాగి, క్రీడలపై ప్రజల్లో అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి టార్చ్ ర్యాలీలో పాల్గొని గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా నడిపించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించి, మండల పరిధిలో త్వరలో నిర్వహించబోయే గ్రామస్థాయి క్లస్టర్ లెవెల్ క్రీడా పోటీల వివరాలను ప్రజలకు వివరించారు.

**-క్రీడలతో శారీరక, మానసిక వికాసం : ఎంపీడిఓ సాయి పవన్..**




పలిమెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సాయి పవన్, ఎస్ఓ రఘు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కప్ పోటీలు గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. మండల విద్యాధికారి తిరుపతి, మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు.

**-విద్యార్థులు, క్రీడాకారులతో కళకళలాడిన ర్యాలీ..**

టార్చ్ ర్యాలీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు,పాఠశాల విద్యార్థులు, అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా క్రీడలే ఆరోగ్యం", ప్రతిభకు వేదిక – సీఎం కప్" వంటి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

**-గ్రామీణ యువతకు గొప్ప అవకాశమం**

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే గొప్ప అవకాశం లభిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. క్రీడల ద్వారా యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సీఎం కప్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**-విజయవంతంగా ముగిసిన కార్యక్రమం**

పలిమెల మండలంలో నిర్వహించిన ఈ టార్చ్ ర్యాలీ, అవగాహన సమావేశం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమన్వయంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలకు పలిమెల మండలం నుంచి భారీ స్థాయిలో పాల్గొనాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు.

## పులి అశోక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

పద్మశాలి కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ కాటారం గ్రామానికి చెందిన పులి అశోక్‌ను శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం తిరుపతి నేత, జిల్లెల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్ ముదిరాజ్, జల్లారపు మల్లయ్య, గోగుల రాజేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.



## కాటారంలో ఘనంగా 'సీఎం కప్' టార్చ్ ర్యాలీ..

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'సీఎం కప్-2026' క్రీడల పోటీలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం కాటారం మండలకేంద్రంలో భారీ టార్చ్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు, ఎంపీడిఓ అడ్డూరి బాబు, తహశీల్దార్ ఎ.నాగరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, పీడీలు, పిటీలు ర్యాలీలో పాల్గొని సీఎం కప్ విజయవంతం కావాలని నినాదాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సీఎం కప్-2026 పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరిగిందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## సర్పంచి రఘు

నరసింహుల పేట జనవరి 9 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పెద్ద నాగారం గ్రామ సర్పంచ్ మందుల రఘు అన్నారు. శుక్రవారం మండలంలోని



పెద్దనాగారం స్టేజి కేంద్రంలో ఏవో వినయ్ కుమార్ సర్పంచ్ రఘు రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని రైతన్న సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రైతుకు కావలసిన ప్రతి ఒక్కరికి యూరియా అందించడం జరుగు తుందని రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని ఆయన రైతులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేరు రామకృష్ణ భూక్య హరిలాల్ వ్యవసాయ విస్తాన్న అధికారులు శరత్ కళ్యాణి నిర్వాహకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కొమ్ములవంచ విద్యార్థిని ఎంపిక

నరసింహుల పేట జనవరి 9



నరసింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఉంగరాల సాయి విశ్వ శ్రీ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఎంపిక కావడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సాయిశ్రీని అభినందించారు మహాత్మ జ్యోతి పూలే పాఠశాల నుండి కామారెడ్డి జిల్లాలో పాల్గొని ప్రథమ బహుమతి గెలుపొందడంతో పాటు రాష్ట్రస్థాయి ఎంపిక కావడం పట్ల పాఠశాల బృందం వర్షం వ్యక్తం చేశారు.

# విజ్ఞాన్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు

ఇనుగుర్తి, జనవరి 9, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంస్కృతికి ప్రతీక సంక్రాంతి పండుగ అని విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్లో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు హరిదాసు, సోదమ్మ, రైతు, గృహిణి వేషధారణలతో అలరించి అందరి మనసులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ వ్యవసాయం, రైతుల జీవితాలతో విడదీయరాని బంధం కలిగి ఉందని తెలిపారు. పండుగల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించవచ్చని అన్నారు. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణల ద్వారా గ్రామీణ జీవన విధానాన్ని చక్కగా



ప్రతిబింబించారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సామాజిక విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా పండుగలను విద్యాపరమైన కార్యక్రమాలతో అనుసంధానిస్తూ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్, తోట అనిత, మద్దెల నీరజ, బోళ్ల సుజాత, కారం పూరి అనూష, పింగిళి

# 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## 108 ప్రోగ్రాం మేనేజర్ నజీర్

ఇనుగుర్తి, జనవరి 9, ప్రభాతవార్త:

ప్రజలకు అందుతున్న అత్యవసర వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు 108 అంబులెన్సులను శుక్రవారం ప్రోగ్రామ్ మేనేజర్ నజీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని సేవలందిస్తున్న అంబులెన్స్ ను సందర్శించిన ఆయన, వాహనంలోని వైద్య పరికరాల పనితీరును స్వయంగా పరీక్షించారు. అంబులెన్స్లో ఉన్న మందుల నిల్వలను, ముఖ్యంగా మందుల కాలపరిమితి ముగిసిందా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర సమయాల్లో ప్రాణరక్షణకు ఉపయోగపడే వైద్య పరికరాల స్థితిగతులను సమీక్షించారు. రోగులను ఆసుపత్రికి తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సకాలంలో స్పందించే విధానంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ నజీర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే 108 సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇనుగుర్తి ప్రాంత ప్రజలకు ఈ అత్యవసర సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని, ప్రజలు వీటిని ఉచితంగా వినియోగించుకోవాలని కోరారు. అంబులెన్స్ సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఎలమద్రి ప్రభాకర్, అంబులెన్స్ పైలట్ పప్పుల వెంకన్న, తండ ప్రశాంత్ పాల్గొన్నారు.



# సర్పంచ్ జాటోత్ హరిచంద్ కు సన్మానం

ఇనుగుర్తి, జనవరి 9, ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చీన్యా తండా గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన జాటోత్ హరిచంద్ ను శుక్రవారం నాడు అటవీ శాఖ అధికారులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపా రు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అధికారులకు సర్పంచ్ హరిచంద్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన చీన్యాతండా గ్రామ ప్రజలకు సదా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఫారెస్ట్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ డి. రాకేష్, సూపర్ వైజర్ జె. శ్రీనివాస్, భిక్షం, పాషా, నరేష్, ఉపసర్పంచ్ కవిత సురేందర్, గ్రామ పెద్దలు జాటోత్ వెంకన్న, రవి, భావి సింగ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## తహశీల్దార్ కు విజ్ఞప్తి చేసిన గ్రామస్తులు

ఇనుగుర్తి జనవరి 9, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో అక్రమంగా గ్రామానికి సంబందించిన భూములను కబ్జా చేసి అతిక్రమణకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఇనుగుర్తి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నముప్పారం గ్రామంలో ఉన్న రైతు వేదిక సమీపంలో నిర్మించిన డబుల్ టెడ్ రూమ్ ల వెనుకాల ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి యొక్క సర్వే నెంబర్లు 620, 623, 624 లలో గల భూమిని ఆ పక్కనే ఉన్న రైతు తన పైన దాదాపు రెండు ఎకరాలు పట్టా చేపించుకొని ఆక్రమిం చుకున్నారని, ఈ సమస్యపై ఎమ్మార్వో తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చిన్న ముప్పారం సబ్ స్టేషన్ పక్కన ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి యొక్క సర్వే నెంబర్ 522లో గల భూమి అన్యక్రాంతమవుతుందన్నారు.. చిన్న ముప్పారంలో ప్రభుత్వ భూములకు బౌండరీ వాల్స్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు ఎమ్మార్వోను కోరారు. అక్రమంగా చట్ట వ్యతిరేకంగా భూకబ్జా చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నముప్పారం గ్రామస్తులు శివాజీ, సునీల్, నరేష్, బుచ్చయ్య, జగన్, నవీన్, వెంకటేష్, ఉపేందర్, వీరేశం, రాములు, అంజి, రాజు, రవి, వెంకన్న, సురేందర్, శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ఎస్ఎస్సి విద్యార్థులకు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్‌తో పాటు డిక్షనరీలు, లైబ్రరీ పుస్తకాలను ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా అందజేసారు. ఈమేరకు ఆ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి శంకర్ మాట్లాడుతూ విద్య, విజ్ఞానం, ఆరోగ్యం, యువత అభివృద్ధి తదితర రంగాలకు సంబంధించి తమ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. ఫౌండేషన్ రూపొందించిన కలాం మిషన్ విద్య-విజ్ఞాన్ సేవా కార్యక్రమంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యంగా జీవించేందుకు చెడు అలవాట్లను దూరం పెట్టాలని, మంచి జీవనశైలిని అలవరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సైనిక్ డాక్టర్ వి పవన్, హెచ్ఎం సారంగపాణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# రెవెన్యూ భూమిని ఫారస్ట్ కు అప్పగించొద్దు

కొత్తగూడ, జనవరి 9, ప్రభాతవార్త

మండలం లోని పోగుల్లపల్లిలో ఉన్న రెవెన్యూ భూములును అటవీ శాఖకు అప్పగించే ప్రతిపాదనను వెంటనే మానుకోవాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. భారత స్వాతత్ర్యోద్యమంలో పనిచేసిన గ్రామ పెద్దలు రాజ బోయిన వెంకటయ్య, ఉడుత కొమురయ్య లాంటి మేదావులు ముందు చూపుతో ఊరి బాగు కోసం బంజరు భూములు అవసరమని ప్రతి కుటుంబానికి 10 గుంటల చొప్పున 70 ఎకరాలకు పైన భూమిని పంచుకొని కాస్తు చేస్తున్నామని, ఈ భూములను కాపాడుకోవడానికి ఊరు మొత్తం ఐకమత్యంతో ఉన్నామని అన్నారు. ప్రభుత్వాలకు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రెవెన్యూ భూముల మీద కన్ను పడి పట్టణాల్లో జరిగే ఔటర్ రింగురోడ్డు కింద పోయే అటవీ భూములకు బదులుగా ఇక్కడి భూములను సి ఏ ల్యాండ్ కింద అటవీ భూములుగా బదలయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీటిని అటవీ అధికారులకు అప్ప చెప్పడానికి గ్రామానికి వచ్చిన బడా కాంట్రాక్టర్లను తామంతా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇది తమ గ్రామ ఆత్మగౌరవ పోరాటమని, తమ ఊరి అభివృద్ధికి ఉపయోగపడాల్సిన రెవెన్యూ భూమిని అటవీ శాఖ దారాదత్తం చేయాలని చూస్తున్న అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ ఊరి రెవెన్యూ భూమిని అటవీ శాఖకు కట్టబెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రభుత్వాన్ని ప్రశ్నిచారు. ఈ భూమిని ఫారెస్ట్ వారికి రాసిస్తే రేపు మా ఊరి అభివృద్ధికి భూమి ఎక్కడి నుంచి వస్తుందని అన్నారు. రెవిన్యూ భూమి బదిలీని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.



# పోలీస్ భద్రత మాసంపై అవగాహణ :

## ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,జనవరి 9,ప్రభాతవార్త

పోలీస్ భద్రత మాసానికి సంభందించి ప్రస్తుతం జనవరి 2026లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్ధానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.శుక్రవారం స్ధానిక భస్టాండ్ సెంటర్లో పోలీస్ భద్రత మాసంపై ఎస్సై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ....ప్రజల్లో రొడ్డు నిబంధనలపై అవగాహణ కల్పించేందుకు ప్రతిఏటా జనవరి నెలలో ఈ కార్యక్రమాలను పోలీసుశాఖ పక్షాన నిర్వహిస్తామన్నారు.పోలీస్ భద్రత మాసం ప్రధాన లక్ష్యం రొడ్డు ప్రమాధాలను పూర్తిగా తగ్గించడంలో బాగంగా పాఠశాలల్లో,కళాశాలల్లో విద్యార్దులకు రొడ్డు భద్రతా నియమాలపై అవగాహణ కల్పించడం,హెల్మెంట్ ధరించడం,సీటు బెల్టు ధరించడం,మైనర్లను డ్రైవింగ్‌కు దూరంగా ఉంచాలని,ట్రిపుల్ రైడింగ్ నేరమని,సంభందిత వాహనాల ధృవీకరణ పత్రాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని,అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తనిఖీలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాహనఛోదకులు పలువురు పాల్గొన్నారు.



## జెడ్‌పిహెచ్ఎస్ దేవునూరులో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ధర్మసాగర్ జనవరి 9 (ప్రభాతవార్త ):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జెడ్‌పిహెచ్ఎస్ దేవునూరు పాఠశాలలో డిసెంబర్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులలో సంక్రాంతి పండగ వాతావరణం ముందుగానే కనిపించేలా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను తెలియజేస్తూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి భాస్కర్ శర్మ రామచంద్ర రెడ్డి పద్మజ యోగిత ప్రీతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన కలెక్ట ర్

**ఐనవోలు, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సం దర్శించారు. తరగతి గదులను, వంటశాల, విద్యార్థుల పడక గదులను, పాఠశాల పరిస రాలతో పాటు విద్యార్థుల విద్యాభ్యాసాలను పరిశీ లించారు. వెల్నెస్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థుల ప్రవర్తన ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు బా ధ్యత వహించాలని ప్రతి వి ద్యార్థి ప్రవర్తన మార్పును పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ జిఇసిఓ ఎస్. సునీత, మండల ఎంఈఓ ఆనందం, తాసిల్దార్ విక్రమ్ కు మార్, ఎంపీడీవో నర్మదా, స్పెష ల్ ఆఫీసర్ కే. సునీత తదితరు లు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**భీమదేవరపల్లి: జనవరి 9 (ప్రభాతవార్త)**



భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో వీరేశం ప్రారంభించారు. ఇకపై కొత్త ఆధార్ కార్డు నమోదు, వేలిముద్రలు ఫోన్ నెంబర్ అప్డేట్ చిరునామా మార్పుల కోసం ఈ కేంద్రాన్ని ప్రారంభించామని ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి డిప్యూటీ తాసిల్దార్ సూర్య, భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే,

కాజీపేట్ మండల్ జనవరి09(ప్రభాతవార్త)కాజీపేట మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి ్త, షాదీముబారక్ ఏడుగురు మందికి లబ్ధిదారులకు చెక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కేఆర్. నాగరాజు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆంగ్లము ఒలంపియాడ్ పోటీలో గట్లనర్సింగాపూర్ విద్యార్థుల ప్రతిభా

**భీమదేవరపల్లి: జనవరి 9 (ప్రభాత వార్త**




)వరంగల్ లోని (నిట్ )నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో శుక్రవారం జరిగినటువంటి డిస్టిక్ లెవెల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంగ్లం ఒలంపియాడ్ టెస్ట్, టెడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్ జిల్లా కాంపిటీషన్లో గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు తమ ప్రతిభ చూపించారు. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లాలోని జిల్లా పరిషత్ హై స్కూల్స్ , గవర్నమెంట్ హై స్కూల్స్, కేజీబీవీ హై స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ , మోడల్ స్కూల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్ట్రీమ్ వన్ లోని జిల్లా పరిషత్, గవర్నమెంట్ హై స్కూల్స్ విభాగంలో హనుమకొండ జిల్లా టేడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించినటువంటి విద్యార్థిని గడిపే ఉత్తేజిత, రాష్ట్రస్థాయి ఆంగ్లం టేడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్ కాంపిటీషన్కు ఎంపికయ్యారు. జిల్లా ఆంగ్లం ఒలంపియాడ్ విభాగంలో విద్యార్థిని యు. రిషిత జిల్లా లెవల్ లో ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా లేవళ్ళు ఇంగ్లీష్ స్టేట్ టాప్ కాంపిటీషన్లో బహుమతులు సాధించినటువంటి విద్యార్థినులు 10వ తరగతి చదువుతున్న గడిపే ఉత్తేజిత, ఎనిమిదో తరగతి చదువుతున్నటువంటి యు. రిషితను, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కామారపు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు కే. అనిత ను ప్రధానోపాధ్యాయులు దోరి రమేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టెక్స్టైల్ పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యం

**కాజీపేట్ మండల్ జనవరి09(ప్రభాతవార్త)**



టెక్స్టైల్ పరిశ్రమలకు మౌలిక వసతుల బలోపేతం ఉపాధి అవకాశాల పెంపుదలకు కీలక ముందడుగు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ కాకతీయ టెక్స్టైల్ పార్క్‌లో శుక్రవారం రోజున టిజిఐఐసి కార్పొరేషన్ ద్వారా సుమారు రూ.11 కోట్ల నిధులతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, మడికొండ కాకతీయ టెక్స్టైల్ పార్క్ ప్రాంతం పరిశ్రమల అభివృద్ధికి కీలక కేంద్రంగా మారుతుందని, ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సుమారు రూ.11 కోట్ల నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగడం వల్ల పరిశ్రమదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, వర్షాకాలంలో నీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. టెక్స్టైల్ రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, పెరుగుతాయని, వర్ధన్నపేట నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడబోమని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్క్ లో దశలవారీగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాననీ హామీ ఇచ్చారు పూర్తి స్థాయిలో టెక్స్టైల్ పార్క్ లో ఉన్న కార్మికుల కోసం ఫౌండేషన్ అక్షయపాత్ర ద్వారా కార్మికులకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తాను అన్నారు. అలాగే తర్వలో మంత్రి పొంగులేటి తో సమావేశం నిర్వహించి పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పించి పార్కులోని ఇండస్ట్రియల్ నడిచే విధంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూరుగోండ శ్రీనివాస్, జోనల్ మేనేజర్ స్వామి, ఎమ్మార్వో బావ్ సింగ్, కాకతీయ టెక్స్టైల్ !! వీవర్స్ వెల్ఫేర్ పొదుపు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడలు మానసిక శారీరకంగా ఉత్సాహాని కలిగిస్తాయి



**రాయపర్తి ప్రభాతవార్త**

జనవరి 09రాయపర్తి మండల కేంద్రంలో రేపు జరగబోయే టోర్నమెంట్ టీమ్స్ ఆడవలసిన మ్యాచ్ ల కోసం కెప్టెన్స్ ముందు డ్రా తీసీన గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి గారు, ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ క్రీడల వలన శారిరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉంటారని క్రీడా స్ఫూర్తి తో ఆడాలని క్రీడాకారులు అందరూ పాల్గొని టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీం మేనేజ్మెంట్సందీప్, రాము, శివ, క్రీడాకారులు కల్యాణ్, ఉబ్బని ముధు, ఐత జంపి, బండారి అశోక్, మహ్మద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనోత్తేజంతో ప్రజల తరపున పోరాడుదాం




**జనవరి 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకుల జరిగింది. మొదట బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూరెండేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒరుగల్లు ప్రజల పక్షాన పోరాడుతున్నారని అన్నారు. ఈ నూతన ఏడాదిలో మరింత నూతనోత్తేజంతో ప్రజల తరపున ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎల్లవేళలా... అండగా నిలిచి కొట్లాడుతుందని అన్నారు. కేసులు, నిర్బంధాలకు వెనకడువేయబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పటిష్టంగా పని చేస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ 4వ డివిజన్ అధ్యక్షులు డా..కంజర్ల మనోజ్ పేరిట రూపొందించిన క్యాలెండర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్లను, డైరీలను, కీచైన్లను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉద్యోగ కార్మిక వ్యతిరేక 4 చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ తో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీన జిల్లా స్థాయి సదస్సును పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## నిరుద్యోగ కళాకారులను గుర్తించాలి వెన్నమల్ల.వెంకటేష్

**కాజీపేట్ మండల్ జనవరి09(ప్రభాతవార్త)**

ఇందిరా పార్క్ ధర్నా చౌక్ హైదరాబాద్ దగ్గర తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తేదీ:2012026 ఉదయం 8:00 గంటలకు జరుగుతున్న పోరు దీక్షలు హనుమకొండ జిల్లాలో ఉన్న కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అనుమకొండ జిల్లా అధ్యక్షులు, వెన్నమల్ల. వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కళాకారులకు 550 ఉద్యోగాలు ఇచ్చారు. అసలైన కళాకారులకు న్యాయం జరగలేదు అన్యాయం జరిగింది ఉద్యమ సమయంలో కాలుకు గజ్జగట్టి భుజాన గొంగడేసి తెలంగాణ రాష్ట్రం రావడానికి పాటలతో ప్రజలను ఉత్తేజపరిచిన అసలైన కళాకారులకు ఉద్యోగాలు రాలేదు కనీసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఈ ప్రజాపాలన ప్రభుత్వంవ1000 మంది కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ పోరు దీక్ష చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు హనుమకొండ జిల్లా నిరుద్యోగ కళాకారుల, అధ్యక్షులు, వెన్నమల్ల. వెంకటేష్, నాగుల. సుధాకర్, కొలిపాక. భాస్క ర్, నమిండ్ల. భాస్కర్, దేవేందర్, వైకుంఠం, మద్దెల. రవికుమార్, పాల్గొన్నారు.